www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 323 ISSUE : 323 | ఆదివారం, 19 ఏప్రిల్, 2026 SUNDAY, APRIL 19, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

## జగిత్యాల నుంచే జైత్రయాత్ర
- కేసీఆర్‌ను సీఎం చేయడానికి కదం తొక్కుతాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



2 లో..



# పునర్వికకు పునర్జన్మ
- లోకేశ్ సమక్షంలో చిన్నారికి రూ.16 కోట్ల ఇంజెక్షన్
- క్రౌడ్ ఫండింగ్ ద్వారా రూ.10 కోట్ల సమీకరణ
- మిగిలిన రూ.6 కోట్లు అందించిన మంత్రి లోకేశ్

అమరావతి, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 18:

అరుదైన స్పైనల్ మస్క్యులర్ అట్రోపీ వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పునర్వికకు పునర్జన్మ లభించింది. శనివారం హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆస్పత్రి వైద్యులు విదేశాల నుంచి తెప్పించిన రూ.16 కోట్ల ఖరీదైన ఇంజెక్షన్‌ను మంత్రి లోకేశ్ సమక్షంలో చిన్నారికి చేసి, చికిత్సను విజయవంతంగా ముగించారు. కర్నూలు జిల్లా వెల్దుర్తికి చెందిన ఏడాది వయసున్న పునర్విక ప్రాణాంతకమైన వెన్నెముక కండరాల క్షీణత వ్యాధితో బాధపడుతోంది. జన్మించి నాలుగు నెలలైనా పాపలో పూర్తిస్థాయిలో కదలికలు లేకపోవడంతో తల్లిదండ్రులు కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. అక్కడి వైద్యుల సూచనతో చిన్నారిని హైదరాబాద్‌లోని రెయిన్‌బో చిన్నపిల్లల ఆస్పత్రికి తీసుకెళ్లారు. పునర్వికకు కోట్లలో ఒకరికి సోకే అరుదైన, ప్రాణాంతకమైన స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ మిగతా 2లో..



# మహిళలూ క్షమించండి..



### కాంగ్రెస్, డిఎంకే, టిఎంసీ, ఎస్పీ స్వార్థపూరిత రాజకీయాలే మీ హక్కులను హరించాయి..

న్యూఢిల్లీ: పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోయినందుకు దేశంలో మహిళలు, ఆడబిడ్డలకు ప్రధాని నరేంద్ర మోడీ క్షమాపణలు తెలిపారు. శనివారం జాతినుద్దేశించి ప్రసంగించిన స్వార్థ రాజకీయాల కోసం కొన్ని పార్టీలు బిల్లును అడ్డుకున్నాయని, మహిళల హక్కులను హరించాయని మండిపడ్డారు. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకేలు దేశంలోని మహిళలకు తీరని అన్యాయం చేశాయని, ప్రతిపక్షాలన్నీ కలిసి భ్రూణ హత్యకు పాల్పడ్డాయని ప్రధాని ఆక్రోషం వ్యక్తం చేశారు. ఆర్టికల్ 131కి రాజ్యాంగ సవరణ చేసి లోక్ సభ స్థానాలో పాటు మహిళా రిజర్వేషన్లను పెంచాలని భావించిన ఎన్డీఏ సర్కార్ ప్రయత్నాలను ప్రతిపక్షాలు నీరుగార్చాయి. శుక్రవారం జరిగిన ఓటింగ్‌లో మెజారిటీ రాకపోవడంతో బిల్లు వీగిపోవడంతో ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిపక్షాలపై భగ్గుమన్నారు. స్వార్థ రాజకీయాల కోసం కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకేలు మహిళలు, ఆడబిడ్డలకు అన్యాయం చేశాయని ఆయన విమర్శించారు. జాతినుద్దేశించి ప్రసంగించిన మోడీ.. 'మహిళా రిజర్వేషన్ బిల్లు పాసవ్వనందుకు దేశంలోని మిగతా 2లో..

## ఉత్తరాదికి, దక్షిణాదికి మధ్య
# చిచ్చు పెట్టొద్దు
- అంతరాలు ఏర్పడితే నియంత్రించలేం
- మహిళా రిజర్వేషన్ల మీద చిత్తశుద్ధి ఉంటే 543 సీట్లలోనే తక్షణం అమలు చేయండి
- దక్షిణాది సీఎంలను నేను స్వయంగా ఒప్పిస్తా
- కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రపతి, ప్రధాని, స్పీకర్‌గా, పార్టీ అధ్యక్షులుగా మహిళలు
- బీజేపీ అధ్యక్షులుగా, సర్‌సంఘ్‌చాలక్‌గా మహిళలు ఎందుకు నియమితులు కాలేదు?
- ఢిల్లీలో విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్

న్యూఢిల్లీ, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 18:

ఉత్తరాదికీ, దక్షిణాదికీ మధ్య గోడలు కట్టవద్దని.. ఒక్కసారి అంతరాలు ఏర్పడితే వాటిని నియంత్రించడం ఎవరికీ సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. అందరూ ఈ దేశంలోనే ఉన్నారని, దేశ ప్రగతి కోసం అందరమూ ప్రయత్నిస్తున్నామని చెప్పారు. 'రాజకీయాల్లో ఇవాళ మీరు పైచేయి సాధించి అధికారంలో ఉండవచ్చు. కానీ, ఆర్థికంగా దక్షిణాది రాష్ట్రాలదే పైచేయి అనే విషయం మరవద్దు. నియోజకవర్గాల పునర్విభజన పేరిట ఉత్తరాదిని బలోపేతం చేయాలనే ప్రయత్నం సరైనది కాదు. ఉత్తరాదికీ, దక్షిణాదికీ, చిన్న రాష్ట్రాలకు మధ్య తేడాలు ఉండటం దేశసమైక్యతకే మిగతా 2లో..





### 9మంది ఐపీఎస్‌ల బదిలీ
2 లో..

# మళ్లీ హోర్ముజ్ మూసివేత
- ప్రకటించిన ఇరాన్ సైన్యం..
- భారత నౌకలపై కాల్పులు..
- ఇరాన్ రాయబారికి కేంద్రం సమన్లు..

టెహ్రాన్: పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ ఉద్రిక్తంగా మారుతున్నాయి. హోర్ముజ్ జలసంధి తెరుచుకుందనే ఆనందం 24 గంటలు కూడా నిలవలేదు. మళ్లీ హోర్ముజ్ జలసంధిని మూసేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. అమెరికా తమ నౌకలపై విధించిన సముద్ర నిర్బంధం కొనసాగుతుండడమే ఇందుకు కారణమని టెహ్రాన్ పేర్కొంది. హోర్ముజ్‌పై కట్టుదిట్టమైన నియంత్రణ విధించినట్లు ప్రకటించింది. అమెరికా తన నిర్బంధాన్ని ఎత్తివేయకపోతే జలసంధి పూర్తిగా తెరవబోమని ఇరాన్ తేల్చి చెప్పింది. హోర్ముజ్‌ను ఇరాన్ నౌకలపై తమ దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించడం ఉద్రిక్తతలను పెంచింది. హోర్ముజ్ జలసంధి గురించి, శాంతి ఒప్పందం గురించి ట్రంప్ సోషల్ మీడియాలో చేస్తున్న పోస్టలన్నీ అబద్ధాలేనని, దౌత్య చర్చలపై



ముందుకు సాగుతుండగా ఇలాంటి తప్పుడు సమచారాన్ని ఇరాన్ అంగీకరించదని ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ ఘాలిబఫ్ పేర్కొన్నారు. కాగా, అమెరికా-ఇరాన్ మధ్య ఏప్రిల్ 20న రెండో దఫా శాంతి చర్చలు జరగబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్ వేదికగానే ఇవి జరగబోతున్నట్టు ఇరాన్ మీడియా పేర్కొంటోంది. అయితే ఈ శాంతి చర్చలు వేదిక, తేదీ గురించి అమెరికా ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు.
మిగతా 2లో..



# త్వరలో మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు శంకుస్థాపన
- ఆదిలాబాద్ విమానాశ్రయ మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి
- భద్రాద్రి కొత్తగూడెం ఎయిర్‌పోర్టుపై నివేదిక రూపొందించాలి
- 3 విమానాశ్రయాల నిర్మాణాలపై సమీక్ష సందర్భంగా అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 18:

రాష్ట్రంలోని వరంగల్, ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ప్రతిపాదించిన విమానాశ్రయాల నిర్మాణాలకు ప్రభుత్వం కార్యాచరణను సిద్ధం చేసిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణాలను వీలైనంత తొందరగా మిగతా 2లో..



# ముగిసిన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు
2 లో..
- ఉభయ సభలు రెండూ నిరవధిక వాయిదా
- లోక్‌సభ ఉదయం 11 గంటలకు ప్రారంభంకాగానే స్పీకర్ ఓం బిర్లా ముగింపు ప్రసంగం

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త
- 2శాతం డీఏ పెంపు!

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త చెప్పింది. కరువు భత్యాన్ని(డీఏ)ను రెండు శాతం పెంచుతూ శనివారం కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. తాజా పెంపుతో మూలవేతనంపై కరువు భత్యం 60శాతానికి మిగతా 2లో..



## రేపు రెండో విడత రైతుభరోసా విడుదల
- 45,11,947 మంది రైతుల ఖాతాల్లో రూ.2,063 కోట్లు జమ
- 2 విడతల్లో కలిపి రైతులకు రూ.5,653 కోట్ల సాయం
- భూపాలపల్లి జిల్లా కాటారం బహిరంగ సభలో నిధులు విడుదల చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- మొదట మేడిగడ్డ బ్యారేజీ పరిశీలన, తర్వాత సభకు



2 లో..

సంపుటి: 1 సంచిక: 323 వార్త వేదిక సూర్య || ఆదివారం, 19 ఏప్రిల్, 2026 ||

# ఉత్తరాదికి దక్షిణాదికి మధ్య చిచ్చు పెట్టొద్దు

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదకరం. ప్రజల మధ్య అపోహలు మొదలైతే వాటిని నియంత్రించలేం. మోదీ, అమిత్ షా ఎన్నాళ్లు ఉంటారు? తమకోసం దేశాన్ని బలహీనం చేయవద్దు. అటువంటి ప్రయత్నం చేస్తే బలంగా అడ్డుకుంటాం' అని తేల్చి చెప్పారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్, పునర్విభజన బిల్లులకు.. పార్లమెంటులో విపక్షాల వ్యతిరేకతతో ఆమోదం లభించని విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో, శనివారం ఢిల్లీలో విలేకరుల సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. యూపీ, బిహార్, పశ్చిమబెంగాల్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర.. ఈ ఏడు రాష్ట్రాల్లో గెలుపుతో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగితే మిగతా రాష్ట్రాల మాటేమిటని ప్రశ్నించారు. ప్రభుత్వంలో అన్ని రాష్ట్రాలూ భాగస్వాములు కావాలన్నారు. దేశభక్తిలో దక్షిణాది ఎవరికీ తక్కువేం కాదని చాటి చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి దేశం ప్రధానమని, ఆ తర్వాత ప్రజలు, చివరకు పార్టీ అని.. ప్రధాని మోదీకి మాత్రం ముందు పార్టీ ప్రధానమని, తర్వాత దేశం, చివరకు ప్రజలని విమర్శించారు. అయితే, మోదీకి అన్నిటికంటే ఆయన ప్రయోజనాలే ముఖ్యమని కొందరు బీజేపీ నేతలు చెబుతుంటారని సీఎం వ్యాఖ్యానించారు. బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రస్తుతం లోక్‌సభలో ఉన్న 543 సీట్లలో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని, అదే ప్రాతిపదికన అసెంబ్లీలలో సీట్లు కూడా రిజర్వు చేయాలని.. సోమవారమే కొత్త చట్టం చేసి మంగళవారం నుంచి అమలు చేయాలని రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. దేశం కోసం మహిళలకు సీట్లు త్యాగం చేస్తామని, స్వయంగా తన నియోజకవర్గాన్ని మహిళలకు కేటాయించినా సమ్మతమేనని తెలిపారు. వచ్చే ఏడాది జరిగే ఉత్తరప్రదేశ్ ఎన్నికల నుంచే అమలు చేయాలని అన్నారు 1971 నుంచి 2011 వరకు జరిగిన ఏ జనాభా లెక్కలనైనా ప్రాతిపదికగా తీసుకోవచ్చని, పునర్విభజన కూడా అవసరం లేదని చెప్పారు. డాటా సిద్ధంగా ఉందని, ఆగస్టు 15 నాటికి ఈ ప్రక్రియ పూర్తవుతుందని, తాను దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులందర్నీ ఒప్పిస్తానని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వం ఉద్దేశ్యం మహిళలకు సీట్లు కేటాయించటం కాదన్నారు. 'మహిళా కోటా పేరుతో లోక్‌సభలో సీట్లు పెంచుకుని అధిక మెజారిటీ సాధించి.. బీసీ, ఎస్సీ, ఎస్టీలకున్న రిజర్వేషన్లను తొలగించేందుకు నరేంద్ర మోదీ ప్రయత్నించారు. 2024 ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే ఈ పాటికి రాజ్యాంగాన్ని మార్చేవారు. ప్రజలు ఆ కుట్రను కనిపెట్టి ఆయనను కేవలం 240 సీట్లకే పరిమితం చేశారు. మిత్రపక్షాల మద్దతుతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు మళ్లీ రాజ్యాంగాన్ని తిరగరాసేందుకు మహిళా రిజర్వేషన్ ముసుగులో ప్రయత్నించారు. కానీ ప్రజలు, విపక్షాలు ఆయనకు లోక్‌సభలో గుణపాఠం చెప్పాయి' అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. లోక్‌సభ సీట్లను పెంచేందుకు జనాభా ప్రాతిపదికను గానీ, ప్రొరాటా విధానాన్నిగానీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమన్నారు. కేంద్ర విధానాల మేరకు దక్షిణాది రాష్ట్రాలు జనాభాను తగ్గించాయని, అందుకు అభినందించాలేగానీ శిక్షించకూడదని చెప్పారు. లోక్‌సభలో మోదీ సర్కారు ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం బీజేపీ చిత్తశుద్ధి లేమికి ఎదురైన ఓటమి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ నేతలు స్వచ్ఛమైన మనసుతో ఆలోచించి ఉంటే మహిళలకు రిజర్వేషన్ కల్పించేందుకు ప్రత్యేకంగా బిల్లు తీసుకొచ్చేవారన్నారు. 2023లో ఆమోదించిన బిల్లుకే కొన్ని చిన్న సవరణలు చేస్తే సరిపోయేదని చెప్పారు. ఓబీసీలకు కూడా రిజర్వేషన్ కల్పించాలన్నది తమ అభిప్రాయమని, కానీ, సమయం లేదనుకుంటే వెంటనే మహిళా రిజర్వేషన్ కల్పించి వచ్చే ఏడాది నుంచే అమలు చేయవచ్చన్నారు. తమకు ఉత్తరాది వారు కూడా మద్దతిచ్చారని, ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ తమ వాదనను సమర్థించారని సీఎం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్‌కు వ్యతిరేకమని బీజేపీ నేతలు గల్లీ గల్లీ తిరిగి ప్రచారం చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. అమెరికాలో ఓటు హక్కు కోసం మహిళలు 150 సంవత్సరాలు పోరాడాల్సి వచ్చిందని, కానీ, స్వాతంత్ర్యం రాగానే కాంగ్రెస్ మహిళలకు పురుషులతో సమానంగా ఓటు హక్కు కల్పించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దేశంలో అత్యున్నత పదవులైన రాష్ట్రపతి, ప్రధాని, లోక్‌సభ స్పీకర్, గవర్నర్ మొదలైన వాటిల్లో మహిళలను ఎన్నుకున్నది కాంగ్రెస్ పార్టీయేనని చెప్పారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించింది రాజీవ్ గాంధీయేనన్నారు. కాంగ్రెస్ అధ్యక్షులుగా ఇందిరా గాంధీ, సోనియాగాంధీ పని చేశారని గుర్తు చేశారు.



1980లో బీజేపీ ఏర్పడిన నాటి నుంచీ 15 మంది ఆ పార్టీ అధ్యక్షులైనప్పటికీ ఒక్క మహిళనూ ఇప్పటి వరకూ అధ్యక్ష పదవిలో నియమించలేదని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ సంస్థాగత ప్రధాన కార్యదర్శుల్లో ఒక్క మహిళను ఇంతవరకూ నియమించలేదని, వందేళ్ల ఆర్ఎస్ఎస్ చరిత్రలో సర్ సంఘ్‌చాలక్‌గా ఒక్కరైనా మహిళ ఉన్నారా అని సూటిగా ప్రశ్నించారు. బీజేపీ నాటకాలు ప్రజలకు బాగా అర్థమయ్యాయని, వారిని ఇక మీదట నమ్మరని చెప్పారు. చట్టసభల్లో సీట్లను పెంచాలనుకుంటే, డీలిమిటేషన్ అమలు చేయాలంటే ఇది సరైన పద్ధతి కాదని, అందరితో చర్చించాలని, పౌరసమాజాన్ని కూడా చర్చల్లో భాగస్వామ్యం చేయాలని, ప్రతి జిల్లాలో జనసభలు ఏర్పాటు చేసి అభిప్రాయాల్ని తీసుకోవాలన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు.. ఎక్కువ మంది పిల్లల్ని కనాలని చెబుతున్నారు కదా అని ఒక విలేకరి ప్రశ్నించగా.. ఆయన చెప్పిన ప్రకారం జనాభాను పెంచడానికి 30 ఏళ్లు పడుతుందన్నారు. 'చంద్రబాబు విజ్ఞుడు, అనుభవజ్ఞుడు, ఆయన తప్పేమీ మాట్లాడరు. అర్థం చేసుకునేవారికి ఆయన మాటల్లో సంకేతాలు చాలు' అని చెప్పారు. ఇప్పటి వరకూ ఎటువంటి చర్చలు లేకుండా పార్లమెంటులో అనేక బిల్లులను ఆమోదింప చేసుకున్నారని, కేసులు పెట్టి భయపెట్టి, సభ్యులను గైర్హాజరు చేయించి బిల్లులను పాస్ చేయించుకున్నారని కేంద్ర సర్కారుపై రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. మహాభారతంలో భీమసేనుడు కూడా గొప్ప యోధున్ని అన్న అహంకారంతో విర్రవీగితే ఓ వృద్ధుడి రూపంలో వచ్చిన హనుమంతుడు బుద్ధి చెప్పి.. అహంకారాన్ని తొలగించారన్నారు. మోదీ అహంకారం కూడా లోక్‌సభలో ప్రజల ముందు ఓడిపోయిందన్నారు. మహిళా రిజర్వేషన్‌కు కాంగ్రెస్ వ్యతిరేకమని మోదీ ప్రచారం చేస్తారు కదా అని అడగ్గా.. మహాభారతంలో శకునికి ఏమైందో చూశారు కదా అని రేవంత్ చెప్పటం గమనార్హం. రామయణ భారతాలను చదివి ఎలా వ్యవహరించకూడదో మోదీ నేర్చుకోవాలని చెప్పారు. కిషన్‌రెడ్డి, లక్ష్మణ్ తనపై చేసిన వ్యాఖ్యల మీద స్పందిస్తూ, వారిద్దరూ మోదీని సంతోషపెడితే చాలు.. ప్రజలు ఏమైనా ఫర్వాలేదనుకుంటున్నారని చెప్పారు. మోదీ భజన చేస్తే పదవి రాదు.. తెలంగాణలో నంబర్లు రావాలి.. సీట్లు లేకపోతే మోదీ బంట్రోతు పదవికూడా ఇవ్వరన్నారు. తెలంగాణ ఏర్పాటుపై బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యల మీద సీఎం రేవంత్‌రెడ్డి స్పందిస్తూ.. పార్లమెంటులో ఏ బిల్లు మీద ఓటింగ్ జరిగినా తలుపులు మూసే జరుపుతారని, రెండుసార్లు ఎంపీగా ఎన్నికైన తేజస్వీ సూర్యకు ఈ విషయంపై అవగాహన లేనట్టుందన్నారు.

# మహిళలూ క్షమించండి..

(మొదటి పేజీ తరువాయి)

మహిళలను నన్ను క్షమించాలని కోరుతున్నా. స్వార్థపూరిత రాజకీయాలు చేసే కాంగ్రెస్, డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ ఈ బిల్లుకు అడ్డుపడ్డాయి. ఈ పార్టీల కారణంగా దేశంలోని మహిళలు ఎంతో క్షోభకు గురయ్యారు. పార్లమెంట్‌లో నిన్న జరిగింది కేవలం బల్లలు చరచడమే కాదు. మహిళల అభిమానం, ఆత్మగౌరవం మీద జరిగిన దాడి. పార్లమెంట్‌లో కాంగ్రెస్, దాని అనుబంధ పార్టీలు వ్యవహరించిన తీరును దేశ మహిళలు ఎల్లకాలం గుర్తు పెట్టుకుంటారు' అని పేర్కొన్నారు. అంతేకాదు మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న ప్రతిపక్ష నాయకులకు శిక్ష వేయాలని మోడీ మహిళాలోకాన్ని కోరారు. మహిళా రిజర్వేషన్ ముసుగులో డీలిమిటేషన్ చట్టాన్ని తీసుకురావాలనుకున్న మోడీ ప్రభుత్వ తీరును ఎండగట్టిన ప్రతిపక్షాలు వ్యతిరేకతంగా ఓటు వేశాయి. తగినంత సంఖ్యా బలం లేకపోవడంతో మోడీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం పాచిక పారలేదు.

# 9మంది ఐపీఎస్‌ల బదిలీ

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 18:**

రాష్ట్రంలో తొమ్మిది మంది ఐపీఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఏఎస్పీ స్థాయి అధికారులకు ప్రమోషన్లు, కొత్త పోస్టింగులు కల్పిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు శనివారం ఉత్తర్వులు జారీచేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, పరిపాలనా సౌలభ్యం కోసం ఈ బదిలీలు చేపట్టినట్లు ప్రభుత్వం పేర్కొన్నది. బదిలీ అయిన అధికారులు వెంటనే తమ కొత్త బాధ్యతలు స్వీకరించాలని ఆదేశాల్లో సూచించారు. ఆసిఫాబాద్ ఏఎస్పీ ఎస్ చిత్తరంజన్‌ను అదే జి ల్లాకు అడిషనల్ ఎస్పీ(పరిపాలన)గా నియమించారు.

# పునర్వికకు పునర్జన్మ

(మొదటి పేజీ తరువాయి)



సోకిందని, ఆమె రక్షించుకునేందుకు.. రూ.16 కోట్ల ఖరీదైన జోల్ జెన్స్మా అనే ఒకసారి మాత్రమే ఇచ్చే జీన్ థెరపీ ఇంజెక్షన్ మాత్రమే మార్గమని వైద్యులు తెలిపారు. చిన్నారి తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడంతో వారు ఈ ఏడాది జనవరిలో దాతల సాయం కోరారు. అదే సమయంలో 'పునర్వికను పునర్జన్మనివ్వరూ..! శీర్షికన 'ఆంధ్రజ్యోతి' ఆ చిన్నారి కన్నవాళ్ల ఆవేదనను వెలుగులోకి తెచ్చింది. 'సేవ్ పునర్విక.. పునర్వికను కాపాడుకుందాం..!' అంటూ సోషల్ మీడియా వేదికగా లక్షల హృదయాలు స్పందించాయి. క్రౌడ్ ఫండింగ్ ద్వారా ఫిబ్రవరి నాటికి రూ.10 కోట్లు సమకూరింది. చిన్నారి బతకాలంటే మరో రూ.6 కోట్లు కావాలి..! అప్పుడే 'అన్నయ్యగా నేనున్నాను' అంటూ మంత్రి లోకేశ్ ఆపన్నహస్తం అందించారు. పునర్విక బాధ్యత తాను తీసుకుంటానని, ఆ చిన్నారిని కాపాడతామని హామీ ఇచ్చారు. అన్నమాట ప్రకారం తాను మరో రూ.6కోట్లు సమకూర్చి అమెరికా నుంచి ఖరీదైన ఇంజెక్షన్‌ను త్వరితగతిన రప్పించే పనిని తన సిబ్బంది ద్వారా నిరంతరం లోకేశ్ పర్యవేక్షించారు. ప్రముఖ ఔషధ కంపెనీ నోవార్టిస్, రెయిన్‌బో ఆస్పత్రి నిర్వాహకులు, వైద్యులను సమన్వయపరిచారు. ఇంజకన్ రావడంతో చిన్నారికి ఇంజెక్షన్ ఇచ్చే వైద్య ప్రక్రియ పూర్తయ్యే వరకు లోకేశ్ ఆస్పత్రిలోనే ఉన్నారు. ఆయన చేసిన కృషితో చిన్నారి ప్రాణాలు నిలిచాయి. లక్షలాది మంది ఆశీస్సులతో పునర్విక ప్రాణం కాపాడుకోగలిగామని లోకేశ్ సంతోషం వ్యక్తం చేశారు. కుమార్తెను బతికించుకోవడం కోసం ఆ తల్లిదండ్రుల ఆరాటం ఎంతో గొప్పదని కొనియాడారు. పునర్వికకు తాము జన్మనిస్తే మంత్రి లోకేశ్, దాతల స్పందనతో పునర్జన్మ లభించిందని చిన్నారి తల్లిదండ్రులు జంపాల సురేశ్ కుమార్, పుష్పావతి సంతోషం వ్యక్తం చేశారు. లోకేశ్ సాయాన్ని జీవితాంతం గుర్తుపెట్టుకుంటామని చెప్పారు. భవిష్యత్తులోనూ అన్ని విధాలా అండగా ఉంటానని లోకేశ్ భరోసా ఇచ్చారని తెలిపారు. తమ కుమార్తెకు చికిత్స చేసిన వైద్యులు, ఆమె ఆరోగ్యం కోసం ప్రార్థించిన, సాయం అందించిన ప్రతి ఒక్కరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు.






# జగిత్యాల నుంచే జైత్రయాత్ర



**జగిత్యాల/హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 18:**

జగిత్యాల నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభమవుతుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తిరిగి కేసీఆర్‌ను సీఎంను చేసేందుకు ఇక్కడి నుంచే కదం తొక్కుతామని శనివారం మీడియాతో చెప్పారు. రాష్ట్రంలో రాజకీయ పునరేకీకరణ జరుగుతోందన్నారు. కేసీఆర్ వంటి సింహం బయటికి వస్తుందంటేనే గుంటనక్కల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని పేర్కొన్నారు. ఏడాది తర్వాత బహిరంగసభలో పాల్గొనేందుకు కేసీఆర్ వస్తున్నారంటేనే కాంగ్రెస్ సర్కారు కుట్రలకు తెర లేపి.. అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. జగిత్యాలలో కేసీఆర్ సభ రోజే సీఎం రేవంత్ మేడిగడ్డ ప్రదర్శన పెట్టుకోవడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. కేసీఆర్ సభతో కాంగ్రెస్ ప్రభుత్వ అట్టర్ ప్లాప్ పాలన బయట పడుతుందని భయం పట్టుకున్న సీఎం రేవంత్.. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్‌తో కలిసి జగిత్యాలలో జన ప్రభంజనాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. అంతకు ముందు జగిత్యాలలో ఈ నెల 20న జరగనున్న కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను శనివారం పార్టీ సీనియర్ నేత హరీశ్‌రావుతో కలిసి కేటీఆర్ పర్యవేక్షించారు. జగిత్యాలలోని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను మరోమారు బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.

**బేషరతుగా బీజేపీ ఎంపీ తేజస్వి క్షమాపణ చెప్పాలి: హరీశ్**

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసేలా వ్యాఖ్యలు చేసిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఉప నేత హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్-పాక్ విభజనతో పోలుస్తారా? అని తేజస్విపై మండి పడ్డారు. జగిత్యాలలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ ఎంపీ తేజస్విని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి వెనకేసుకొస్తున్నారన్నారు. లోక్‌సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు తెలుస్తోందన్నారు. రాష్ట్రం నుంచి ఎన్నికైన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు దిష్టిబొమ్మల్లా కూర్చున్నారని ఎద్దేవా చేశారు.

## మళ్లీ హోర్ముజ్ మూసివేత

**ఇరాన్ రాయబారికి కేంద్రం సమన్లు..**

హోర్ముజ్ జలసంధిలో భారత నౌకలపై కాల్పులు జరిగిన ఘటనపై కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించింది. భారత్‌లోని ఇరాన్ రాయబారి మహమ్మద్ ఫతాలీని పిలిపించి అధికారికంగా నిరసన తెలియజేయనుంది. హోర్ముజ్ జలసంధిలో భారత జెండా ఉన్న నౌకలపై కాల్పులు జరిగిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఘటనలో నౌకలు, సిబ్బంది సురక్షితంగానే ఉన్నారు. హోర్ముజ్ జలసంధిలో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ యూనిట్లు కాల్పులు జరపడంతో ఆ నౌకలు తమ మార్గాన్ని మార్చుకోవలసి వచ్చింది. ఆ నౌకలు ఇరాక్ నుంచి రెండు మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత్‌కు తీసుకొస్తున్నట్లు సమాచారం. కాగా, భారత నౌకలపై కాల్పుల ఘటనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఇరాన్‌కు నిరసన తెలపనుంది. భారత్‌లోని ఇరాన్ రాయబారికి విదేశాంగ శాఖ సమన్లు జారీ చేసింది. ఈ ఘటనపై టెహ్రాన్ నుంచి పూర్తి స్పష్టత కోరింది. శనివారం ఉదయం భారతదేశానికి వస్తున్న ఎనిమిది నౌకలు హోర్ముజ్ జలసంధిని సమీపించాయి. ఒక నౌక సురక్షితంగా హోర్ముజ్ జలసంధిని దాటేసింది. ఆ తర్వాత ఐఆర్‌జీసీ కాల్పుల నేపథ్యంలో మిగిలిన ఏడు నౌకలు వెనుదిరగవలసిన పరిస్థితి తలెత్తింది. కాగా, హోర్ముజ్‌లో నెలకొన్న ఈ పరిణామాలను డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ నిశితంగా పరిశీలిస్తోంది.

## ముగిసిన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

**న్యూఢిల్లీ:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగిశాయి. శనివారం పార్లమెంట్ ఉభయ సభలు రెండూ నిరవధికంగా వాయిదాపడ్డాయి. లోక్‌సభ ఉదయం 11 గంటలకు ప్రారంభంకాగానే స్పీకర్ ఓం బిర్లా సమావేశాల ముగింపు ప్రసంగాన్ని చదివారు. అనంతరం ఆయన సభను నిరవధికంగా వాయిదా వేశారు. 'వందేమాతరం' గీతాలాపనతో సమావేశాలు ముగిశాయి. సభలో తొలిసారిగా జాతీయ గీతంలోని ఆరు చరణాలూ ఆలాపించారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు జనవరి 28న ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ సమావేశాల్లో భాగంగా లోక్‌సభ దాదాపు 151 గంటల 42 నిమిషాల పాటు సమావేశమైనట్టు స్పీకర్ తెలిపారు. ఈ సమావేశాల్లో లోక్‌సభ ఉత్పాదకత 93 శాతంగా ఉందన్నారు. మరోవైపు రాజ్యసభ కూడా నిరవధికంగా వాయిదా పడింది. సభ్యుల సహకారంతో సభ ఉత్పాదకత 110 శాతంగా ఉన్నట్టు ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ సీపీ రాధాకృష్ణన్ పేర్కొన్నారు. ఎగువ సభ 157 గంటల 40 నిమిషాల పాటు సమావేశమైనట్టు తెలిపారు. ఏప్రిల్ 16 నుంచి 18 వరకు నిర్వహించిన సమావేశాల్లో భాగంగా డిప్యూటీ చైర్మన్‌గా హరివంశ్‌ను ఎన్నుకున్నారు. పార్లమెంట్ ఉభయ సభల నిరవధిక వాయిదా తర్వాత రాధాకృష్ణన్ తన కార్యాలయంలో పలువురు ఎంపీలతో భేటీ అయ్యారు. రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్, రాజ్యసభలో సభా నాయకుడు జేపీ నడ్డా, విపక్ష నేత మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, బీజేపీ అధ్యక్షుడు, ఎంపీ నితిన్ నబీన్, దిగ్విజయ్ సింగ్, రాజీవ్ శుక్లా, ప్రమోద్ తివారీ, రంజీత్ రంజన్, నసీర్ హుస్సేన్ తదితర ఎంపీలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

చేరుకుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. 2026 జనవరి ఒకటో తేదీ నుంచే ఈ డీఏ పెంపు అమల్లోకి వస్తుందని.. 50.5 లక్షల మంది ఉద్యోగులు, 68.3 లక్షల మంది పెన్షనర్లకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఈ పెంపుతో కేంద్ర ప్రభుత్వంపై రూ.6,791 కోట్లు భారం పడుతుందని వెల్లడించారు. పెరిగిపోయే ధరాభారం, ద్రవ్యోల్బణానికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకోసారి ఉద్యోగులు/పెన్షనర్లకు అదనపు డీఏను ప్రకటిస్తూ ఉంటుంది.

**త్వరలో మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు శంకుస్థాపన**

ప్రారంభించేందుకు అవసరమైన భూసేకరణ, సాంకేతిక అనుమతులు, మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేస్తున్నట్టు వెల్లడించారు. రాష్ట్రాన్ని సమగ్రాభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజాప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. మూడు విమానాశ్రయాల నిర్మాణాలపై శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సదరన్ రీజియన్ ఈడీ రాజ్‌కిషోర్, ఏవియేషన్ డైరెక్టర్ భరత్‌రెడ్డితో కలిసి మంత్రి పొంగులేటి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విమానాశ్రయాల ఏర్పాటుపై కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ పనులను త్వరితగతిన ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు. వరంగల్ జిల్లాలోని మామునూరు ఎయిర్‌పోర్టు కోసం ఇప్పటికే 953 ఎకరాల భూమిని సేకరించి కేంద్రానికి అప్పగించామని, ఈ ప్రాజెక్టుకు వీలైనంత త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. ఆదిలాబాద్ విమానాశ్రయాన్ని రక్షణ శాఖ, సివిల్ ఏవియేషన్, తెలంగాణ ప్రభుత్వం సంయుక్తంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించామని, ఇందుకు సంబంధించిన మాస్టర్‌ప్లాన్‌ను తక్షణమే సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. భూ సేకరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గతంలో ఎయిర్‌పోర్టుకు కేటాయించిన స్థలం నిర్మాణానికి అనువుగాలేదని కేంద్ర పౌర విమానయాన శాఖ తెలిపిన నేపథ్యంలో దీనిపై లోతుగా అధ్యయనం చేసి సాధ్యాసాధ్యాలపై నివేదిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు.

## రేపు రెండో విడత రైతుభరోసా విడుదల

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఏప్రిల్ 18:**

యాసంగి రెండో విడత రైతు భరోసా నిధుల విడుదలకు రాష్ట్ర సర్కారు సిద్ధమైంది. సీఎం రేవంత్ సోమవారం ఈ నిధులను విడుదల చేయనున్నారు. రెండో విడత కింద 45,11,947 మంది రైతుల ఖాతాల్లో రూ.2,063 కోట్లు జమకానున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారంలో జరిగే బహిరంగ సభ నుంచే సీఎం ఈ నిధులను విడుదల చేయనున్నారు. రాష్ట్రంలో 73 లక్షల మంది రైతులు ఉన్నారు. యాసంగి రైతు భరోసా సాయం కింద మార్చి 23న ప్రతి రైతుకూ ఒక్కో ఎకరానికీ రూ.6వేల చొప్పున దాదాపు రూ.3,590 కోట్ల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశారు. ఇప్పుడు రెండో విడత కింద దాదాపు 36.72 లక్షల ఎకరాలకు చెందిన అన్నదాతలకు రైతు భరోసా అందనుంది. రెండు విడతల్లో కలిపి రైతులకు మొత్తం రూ.5,653 కోట్ల సాయం అందినట్లవుతుందని వ్యవసాయ శాఖ వెల్లడించింది. మూడో విడత నిధులను వీలైనంత త్వరగా అందించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. కాగా, సీఎం రేవంత్ సోమవారం కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించనున్నారు. తర్వాత అక్కడి నుంచి బయలుదేరి కాటారం బహిరంగ సభకు వెళ్లనున్నారు.



## ట్రాఫిక్ నిబంధనలు పాటించి.. సురక్షితంగా ఇంటికి చేరండి

**- 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో వాహనదారులకు కౌన్సెలింగ్**

**- జరిమానా వేయకుండానే అవగాహన కల్పించిన పోలీసులు**

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 18 ( వార్త వేదిక సూర్య ) :




రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" ప్రచారం శనివారం ఆరో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆరామ్‌ఘర్ చౌరస్తాలో రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించకుండా, కౌన్సెలింగ్ ఇచ్చి పంపించడం విశేషం. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఎస్ హెచ్ ఓ సి. హెచ్. రాజు మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు తమ కుటుంబ సభ్యుల క్షేమం కోసమైనా నిబంధనలు పాటించాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. ప్రమాదం జరిగినప్పుడు ఇవి ఏ విధంగా ప్రాణాలను కాపాడతాయో ఉదాహరణలతో వివరించారు. అలాగే, ప్రమాద బీమా (ఇన్సూరెన్స్) క్లెయిమ్ చేసుకోవడానికి డ్రైవింగ్ లైసెన్స్ మరియు చెల్లుబాటులో ఉన్న ఇన్సూరెన్స్ పత్రాలు ఎంత కీలకమో వివరించారు. అనంతరం ఔటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్-17 అప్-ర్యాంప్ వద్ద ట్రాఫిక్ పోలీసులు మరియు ఐఆర్‌బీ బృందం కలిసి "నో ఎంట్రీ" సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఎగ్జిట్-17 నుండి ఎగ్జిట్-18 మధ్య గల లేన్ డిసిప్లిన్ మరియు వేగ పరిమితి బోర్డులను తనిఖీ చేశారు. అస్పష్టంగా ఉన్న సైన్ బోర్డులకు తిరిగి స్టిక్కర్లు వేయాలని ఐఆర్‌బీ ప్రతినిధి ఖలీల్‌కు ఎస్‌హెచ్‌ఓ సూచించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు ఐఆర్‌బీ బృంద సభ్యులు పాల్గొన్నారు

## అంగన్‌వాడీ కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్ల వితరణ

**చిన్నారుల సౌకర్యార్థం బీజేపీ నేత గుడిసె యాదయ్య చొరవ**

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 18 ( వార్త వేదిక సూర్య ) :



శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రానికి శనివారం భారతీయ జనతా పార్టీ నాయకులు గుడిసె యాదయ్య రెండు సీలింగ్ ఫ్యాన్లను వితరణగా అందజేశారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కేంద్రంలోని చిన్నారులు ఉక్కపోతతో ఇబ్బంది పడకుండా ఉండేందుకు తన వంతు సామాజిక బాధ్యతగా వీటిని అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ జ్యోతి మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రంలోని సౌకర్యాల కొరతను గుర్తించి, చిన్నారుల పట్ల ఉదారతతో స్పందించిన గుడిసె యాదయ్య కి మరియు ఇతర నాయకులకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇటువంటి సేవా దృక్పథం అందరికీ ఆదర్శనీయమని ఆమె కొనియాడారు. సమాజంలోని దాతలు ముందుకు వచ్చి అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అంబేద్కర్ మరియు డాక్టర్ జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు దాసరి రమేష్, నేషనల్ అంబేద్కర్ సేన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పంబల రాజు, శివాజీ పొదుపు సంఘం అధ్యక్షులు శివకుమార్ సాదు, రాజేంద్రనగర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గొడుగు సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా సావిత్రి నియామకం

**- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆశీస్సులు**

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 18 ( వార్త వేదిక సూర్య ) :



కాంగ్రెస్ పార్టీ 127వ డివిజన్ మణికొండ మహిళా అధ్యక్షురాలిగా నియమితులైన కె. సావిత్రి, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె తన నియామక పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని సావిత్రి పేర్కొన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆమెకు అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో మహిళా విభాగాన్ని మరింత శక్తివంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మహిళా వ్యతిరేకి

**- బీజేపీ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్**

చౌటుప్పల్ ఏప్రిల్ 18 వార్తా వేదిక సూర్య





మహిళా సాధికారతకు అడ్డంకిగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ శనివారం చౌటుప్పల మండలంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు పై కాంగ్రెస్ పార్టీ ద్వాంద వైఖరిని ప్రదర్శిస్తూ, మహిళలకు న్యాయం చేయకుండా, సమాన హక్కులు కల్పించడలో కాంగ్రెస్ కు నిజమైన సంకల్ప ఎప్పుడు లేదు అని ఈ సంఘటన ద్వారా పృధ్వైందన్నారు. అనంతరం బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడా బయలుదేరగా పోలీసులు ఆ కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి రమణ గోని శంకర్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి ఆల చిరంజీవి బుడ్డ సురేష్ యాస అశోక్ రెడ్డి ఉడుగు వెంకటేశం గౌడ్ పాలకుర్ల జంగయ్య గౌడ్ ఉబ్బు బుచ్చయ్య గోష్క నీరజ బర్మా నాగరాణి కడెం భాగ్యమ్మ బోడిగే పద్మ కట్ట కృష్ణ దిండు భాస్కర్ లగోని పాండు కొయ్యాడ స్వామి గౌడ్ ఓరకంటి భాను అమృత దశరథ మధు లింగస్వామి బతరాజు వెంకటేష్ వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ అవార్డుల స్వీకరించిన తిరందాసు ధనంజయనం

**ఘనంగా సన్మానించిన పద్మశాలి నాయకులు**

చౌటుప్పల్ ఏప్రిల్ 18 వార్తా వేదిక సూర్య



చౌటుప్పల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీశ్రీశ్రీ మరుద్వతి మద్దెలమ్మ అమ్మవారి దేవాలయంలో శుక్రవారం రోజున తెలంగాణ ప్రభుత్వం చే అత్యంత ప్రతిష్టాత్మకమైన గద్దర్ అవార్డును స్వీకరించిన యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు చిరందాసు ధనుంజయ అభినందించి శాలువాలతో సన్మానించారు.. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్ర ఆధారంగా నిర్మించిన డాక్యుమెంటరీ చిత్రం కు 2026 ఉగాది పర్వదినమున ఈ అవార్డును చిరందాసు ధనుంజయ అందుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెల్లంకి గ్రామ సర్పంచ్ ఇదం రాధా శ్రీనివాస్ హాజరు అయినారు ఇట్టి కార్యక్రమంలో మరుద్వతీ దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు గోశిక స్వామి, అధ్యక్షులు గుర్రం నరసింహ, ప్రధాన కార్యదర్శి గోశిక అంజయ్య, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్మారక సేవా సమితి అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య మార్కండేయ దేవస్థానం ధర్మకర్తలు బడుగు శ్రీరాములు, గుర్రం వెంకటేశం, శ్రీ శివ భక్త మార్కండేయ దేవస్థాన కమిటీ అధ్యక్షులు బడుగు జయప్రకాష్, ప్రధాన కార్యదర్శి గోశిక బాల నరసింహ, దుర్గా ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు గోశిక బాలరాజు, గోశిక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అత్తాపూర్ - శివరాంపల్లి మార్గంలో 'ఫుట్‌పాత్' ఆక్రమణల తొలగింపు



**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్**

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 18 ( వార్త వేదిక సూర్య ) :

రంగారెడ్డి జిల్లా పరిధిలోని అత్తాపూర్ నుండి శివరాంపల్లి వరకు ప్రధాన రహదారిపై ఉన్న అక్రమ ఆక్రమణలపై జిహెచ్ఎంసి అధికారులు శనివారం ఉక్కుపాదం మోపారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు భారీ పోలీస్ బందోబస్తు నడుమ కూల్చివేశారు. గత కొద్దిరోజులుగా ఫుట్‌పాత్ ఆక్రమణల వల్ల పాదచారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, సంబంధిత వ్యక్తులకు అధికారులు పలుమార్లు నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ ఆక్రమణదారుల నుండి ఎటువంటి స్పందన రాకపోవడంతో, టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్ పర్యవేక్షణలో ఈరోజు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. జేసీబీలతో అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఫుట్‌పాత్‌లను ఆక్రమించడం వల్ల ప్రజలు ప్రాణాలకు తెగించి రోడ్లపై నడవాల్సి వస్తోందని, దీనివల్ల ట్రాఫిక్ సమస్యలు తీవ్రమవు తున్నాయని తెలిపారు. ముఖ్యంగా రద్దీ సమయాల్లో వాహనదారులకు, పాదచారులకు ఈ ఆక్రమణలు పెద్ద అడ్డంకిగా మారాయని పేర్కొన్నారు.మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే సహించేది లేదని అధికారులు హెచ్చరించారు. ఒకసారి తొలగించిన తర్వాత కూడా మళ్లీ ఆక్రమణలకు పాల్పడితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ శ్రీధర్ స్పష్టం చేశారు. నగర సుందరీకరణ, ప్రజా సౌకర్యం దృష్ట్యా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

# మన ఊరి బడి మన బాధ్యత కాదా?

**దాతలు ఇచ్చిన వసతులను నాశనం చేస్తారా? : ప్రధాన ఉపాధ్యాయిని బి. ప్రేమిల**

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 18 ( వార్త వేదిక సూర్య ) :





విద్యార్థుల విజ్ఞాన కేంద్రాలైన ప్రభుత్వ పాఠశాలలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నేతాజీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి. ప్రేమిల అన్నారు. పాఠశాల ముగిసిన తర్వాత స్థానిక పిల్లలు ఆవరణలోకి ప్రవేశించి చేస్తున్న నష్టంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాల సమయం ముగిసిన అనంతరం చుట్టుపక్కల ఉన్న పిల్లలు గేట్లు మరియు ప్రహరీ గోడలు దూకి అక్రమంగా లోపలికి వస్తున్నారని ఆమె తెలిపారు. అక్కడ ఆడుకునే క్రమంలో అత్యంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ.. వాటర్ ట్యాప్‌లను (నల్లాలు) పీకివేస్తున్నారని, సింకు దగ్గర ఉన్న బండలను పగులగొడుతున్నారని వివరించారు. పిల్లల అల్లరి చేష్టల వల్ల పాఠశాల మౌలిక వసతులు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆమె పేర్కొన్నారు. నెల రోజుల క్రితమే ఒక స్వచ్ఛంద సంస్థ విద్యార్థుల సౌకర్యార్థం తమ సొంత నిధులతో నీటి వసతి, ఇతర సౌకర్యాలను కల్పించింది. ఎంతో విలువైన వస్తువులను ఇలా ఆడుకుంటూ డ్యామేజ్ చేయడం బాధాకరం అని ప్రేమిల ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులను, దాతల సాయంతో సమకూరిన వస్తువులను ధ్వంసం చేయడం చట్టరీత్యా నేరమని ఆమె గుర్తు చేశారు. ఆస్తులను డ్యామేజ్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. పిల్లలు సాయంత్రం వేళల్లో బడి ఆవరణలోకి వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని కోరారు. మన ఊరి బడి - మన బాధ్యత' అనే సంకల్పంతో గ్రామ ప్రజలందరూ పాఠశాల ఆస్తులను కాపాడుకోవాలని, మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.




## నేడు బాబుల్‌రెడ్డినగర్‌లో 'హిందూ సమ్మేళనం'

**ఆర్ ఎస్ ఎస్ శత వసంతాల వేళ హిందూ సమాజం ఐక్యం కావాలి**

**ముఖ్య అతిథులుగా పూజ్య స్వామీజీ, వర్కల కృష్ణ, కాసుల మానస**

**. గడప దాటితే అందరం హిందువులమే.. భరతమాత ముద్దుబిడ్డలమే!**

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 18 ( వార్త వేదిక సూర్య )

హిందూ సమాజాన్ని అజేయమైన శక్తిగా తీర్చిదిద్ది, దేశానికి పూర్వ వైభవాన్ని తీసుకురావడమే లక్ష్యంగా బాబుల్‌రెడ్డినగర్‌లో ఆదివారం (ఏప్రిల్ 19న) సాయంత్రం 5:00 గంటలకు బాబుల్‌రెడ్డినగర్ బొడ్రాయి వద్ద భారీ 'హిందూ సమ్మేళనం' నిర్వహించ నున్నట్లు నిర్వహణ సమితి ప్రతినిధులు తెలిపారు.

1925లో ప్రారంభమైన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వంద సంవత్సరాల చారిత్రాత్మక ప్రయాణాన్ని పూర్తి చేసుకుంటున్న తరుణంలో, ఈ సమ్మేళనం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. దేశాన్ని పూర్వ వైభవ స్థితికి తీసుకువెళ్లాలంటే, హిందూ సమాజం తనలోని అంతర్గత భేదాలను విడనాడి, ఐకమత్యంతో పునరంకితం కావాల్సిన సమయం ఆసన్నమైందని నిర్వహణ సమితి పిలుపునిచ్చింది. గడప లోపల కులం - గడప దాటితే హిందువులం, ప్రియ బంధువులం అనే నినాదంతో సాగే ఈ కార్యక్రమం, సమాజంలో సమరసత, సేవాభావం మరియు ఏకాత్మతను పెంపొందించనుంది. వర్తమాన పరిస్థితుల్లో హిందూ సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను ధైర్యంగా ఢీకొట్టి, భావి తరాలకు ధర్మబద్ధమైన మార్గాన్ని చూపేందుకు ఈ వేదిక పునాది కానుంది. ఈ మహత్తర కార్యానికి శ్రీశ్రీశ్రీ పూజనీయ స్వామీజీ , భాగ్యనగర్ విభాగ్ సహకార్యవాహ వర్కల కృష్ణ , మరియు రాష్ట్ర సేవిక సమితి ప్రముఖ్ కాసుల మానస హాజరై తమ అమూల్యమైన సందేశాలతో హిందూ బంధువులకు దిశానిర్దేశం చేయనున్నారు.

బాబుల్‌రెడ్డినగర్, మార్కండేయనగర్, రామకృష్ణ హిల్స్, సాయిబాబా నగర్ పరిసర ప్రాంతాలలోని హిందూ సోదర సోదరీమణులు తమ ధర్మ రక్షణ కోసం, ఐకమత్యం చాటడం కోసం ఈ సమ్మేళనానికి భారీగా తరలిరావాలని నిర్వహణ సమితి హృదయపూర్వకంగా ఆహ్వానిస్తోంది.

## కోర్టు ఆదేశాల ధిక్కరణ

**- అత్తాపూర్ ఆర్డీవోకు నెల రోజుల జైలు శిక్ష విధిస్తూ హైకోర్టు సంచలన తీర్పు**

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 18 ( వార్త వేదిక సూర్య )



న్యాయస్థానం ఆదేశాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించినందుకు గాను అత్తాపూర్ ఆర్డీవోపై తెలంగాణ హైకోర్టు కఠిన నిర్ణయం తీసుకుంది. కోర్టు ధిక్కరణ కింద సదరు అధికారికి నెల రోజుల సాధారణ జైలు శిక్షతో పాటు రెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. రంగారెడ్డి జిల్లా పెద్ద షాపూర్‌లోని సర్వే నంబర్ 172-183 పరిధిలో గల 74 ఎకరాల సీలింగ్ భూమిపై గత కొంతకాలంగా వివాదం నెలకొంది. ఈ విషయంలో గతంలో హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, రెవెన్యూ అధికారులు వాటిని అమలు చేయలేదు. దీనిపై బాధితుడు యూసుఫుద్దీన్ హైకోర్టును ఆశ్రయించి ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. సమయానికి విచారణ జరిపి ఉత్తర్వులు జారీ చేయడంలో ఆర్డీవో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయస్థానం, ఈ శిక్షను ఖరారు చేసింది. ఒకవేళ జరిమానా చెల్లించని పక్షంలో మరో రెండు వారాల పాటు శిక్షను పొడిగించాలని ఆదేశాల్లో పేర్కొంది. అయితే, ఈ తీర్పుపై పైకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు వీలుగా శిక్ష అమలును రెండు వారాల పాటు నిలిపివేస్తూ ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది.

సంచిక: 323 వార్త వేదిక సూర్య
హైదరాబాద్ ఆదివారం, ఏప్రిల్ 19, 2026

# ముంపు ముంగిట మణికొండ

**నిద్రలో అధికార యంత్రాంగం!**

**నత్తనడకన నాలా పనులు.. ఆగస్టులో టెండర్లు పడినా అడుగు ముందుకు పడలే**

**బఫర్ జోన్లలో నిబంధనల ఉల్లంఘనపై అధికారుల మౌనం: బీఆర్ఎస్ నేతల ధ్వజం**



మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 18 ( వార్త వేదిక సూర్య ) :
రానున్న వర్షాకాలం మణికొండ వాసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ప్రభుత్వం మరియు అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈసారి కూడా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యే ప్రమాదం కనిపిస్తోంది. శనివారం మణికొండ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ.వి.వీ కాలనీ, పందెంవాగు, పెద్ద చెరువు మరియు నెక్నంపూర్ చిన్న చెరువు ప్రాంతాల్లో పర్యటించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ఉన్న లోపాలను ఎత్తిచూపుతూ అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద చెరువు డ్రెయిన్ పనులు నిబంధనల ప్రకారం డౌన్ స్ట్రీమ్ నుండి ప్రారంభం కావాల్సి ఉండగా, నేటికీ అతీగతీ లేదని నాయకులు మండిపడ్డారు. 2025 ఆగస్టులోనే టెండర్లు పూర్తయినా, ఇప్పటికీ "డ్రాయింగ్స్ సిద్ధంగా లేవు" అనే కుంటిసాకులు చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. అధికారుల ఈ తాత్సారం వల్ల సామాన్య ప్రజలు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని ధ్వజమెత్తారు.

ప్రస్తుతం పందెంవాగు నాలా చెత్తాచెదారంతో నిండిపోయిందని, డ్రెయిన్ పైపుల అవుట్‌లెట్ కంటే నీటి మట్టం ఎత్తులో ఉందని వారు పత్రికా ముఖంగా వెల్లడించారు. గతేడాది కామారెడ్డిలో సంభవించిన భారీ వర్షాల తరహాలో ఇక్కడ వాన పడితే, ప్రతిభ స్కూల్ నుంచి ఇ.వి.వి కాలనీ వరకు ఉన్న లోతట్టు ప్రాంతాలు పూర్తిగా మునిగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కనీసం పూడికతీత పనులు కూడా చేపట్టకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. నెక్నంపూర్ చిన్న చెరువు వద్ద ఎస్టీపీ పనుల వివరాలు గోప్యంగా ఉంచడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. పూజా బిల్డర్స్ నిర్మించిన రిటైనింగ్ వాల్ వెలుపల పైపులు వేయడంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇది బఫర్ జోన్ అయితే బిల్డర్ భూమికి, చెరువుకు మధ్య విభజన ఎందుకు లేదని ప్రశ్నించారు. ఈ విషయంలో 'హైడ్రా' అధికారులు ఎందుకు స్పందించడం లేదని వారు నిలదీశారు. ప్రజల భద్రతను దృష్ట్యా యుద్ధ ప్రాతిపదికన డ్రెయిన్ మరియు ఎస్టీపీ పనులు పూర్తి చేయాలని, పనుల వివరాలను బోర్డుల ద్వారా పారదర్శకంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, షేక్ ఆరిఫ్, యాలాల కిరణ్, భాను చందర్, జై రామ్, సుమనళిని, రాజేంద్ర ప్రసాద్, కందాడ ప్రవీణ్, చెరుకూరి బాలాజీ, వెంకట్ చకిలం తదితరులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**-జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్**

నల్గొండ టౌన్ ఏప్రిల్ 18 (వార్త వేదిక సూర్య)
నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో ఆకస్మికంగా మరణించిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ నజీరుద్దీన్ గారి కుటుంబానికి తెలంగాణ పోలీస్ శాఖ తరఫున ఆర్థిక సహాయం అందజేయబడింది. తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, హైదరాబాద్ గారి ఆదేశాల మేరకు, విధుల్లో ఉండగా మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ పోలీస్ విధవ నిధి (ఔఱంశీష జశీతీజూబం ఖీబఅం) ద్వారా మొత్తం రూ. 1,00,000 (ఒక లక్ష రూపాయలు) మంజూరు చేయబడింది.

ఈ నిధి నుండి మంజూరైన చెక్కును, మిర్యాలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో పనిచేసిన హెడ్ కానిస్టేబుల్ నజీరుద్దీన్ గారి సతీమణి శ్రీమతి షాహినా బేగం గారికి, నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది తమ విధుల్లో ప్రజల భద్రత కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, అలాంటి సిబ్బంది సేవలను ప్రభుత్వం ఎల్లప్పుడూ గౌరవిస్తుందని తెలిపారు. విధుల్లో ఉండగా మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, వారి సంక్షేమం కోసం పోలీస్ శాఖ నిరంతరం సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ షబ్బీర్,పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ముందు తన పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్న మీసాల సైదులు

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 18 (వార్తా వేదిక సూర్య )



తిప్పర్తి మండలం లోని సిలార్మియగూడెం కు చెందిన మీసాల సైదులు తన పుట్టిన రోజును డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ముందు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ముందు నా పుట్టినరోజు జరుపుకోవడం నాకు ఎంతో గౌరవంగా, ప్రేరణగా అనిపించిందన్నారు. ఈ పుట్టినరోజు నా జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోయేలా మారిందని తెలిపారు. అందరితో కలిసి ఈ ప్రత్యేక దినాన్ని పంచుకోవడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. తన ఆనందంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. యువత విద్య, విజ్ఞానం ద్వారానే తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలునిచ్చారు.సామాజిక చైతన్యం కోసం తను చేస్తున్న ఈ ప్రయత్నాన్ని పలువురు అభినందించారు.అలాగే గ్రామ ప్రాథమిక పాఠశాలలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, విద్యార్థుల తో కలిసి భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.

## మే డేను విజయవంతం చేయండి



**: ఏఐటీయూసీ పిలుపు**

**నాలుగు లేబర్ కోడ్లు రద్దు వరకు పోరాటం కొనసాగాలి**

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 18 ( వార్త వేదిక సూర్య ) :
అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే)ను విజయవంతంగా నిర్వహించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. చంద్రయ్య పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేసే వరకు కార్మిక వర్గం పోరాటాలు కొనసాగించాలని ఆయన అన్నారు.ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సమావేశం శంషాబాద్ పట్టణంలోని కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కే. రామస్వామి అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ, కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికులకు నష్టదాయ కమని విమర్శించారు. వాటిని రద్దు చేసే వరకు ఉద్యమాలు కొనసాగించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లాలో లక్షలాది మంది కార్మికులు ఉన్నారని, వారి హక్కుల కోసం ఏఐటీయూసీ పోరాడుతుందని తెలిపారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ, కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని, కాంట్రాక్టర్ల దోపిడీ పెరిగిందని ఆరోపించారు. మే డేను నాలుగు లేబర్ కోడ్ల రద్దు కోసం పోరాట దినంగా నిర్వహించాలని సూచిం చారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కే. రామస్వామి, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్, జిల్లా కార్యదర్శులు ఎస్. మల్లేష్, వనంపల్లి జైపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు టి. నరసింహారెడ్డి, కార్యవర్గ సభ్యులు నర్రాగిరి సక్రు నాయక్, కే. రాజు, బాబురావు, ప్రభాకర్, శివయ్య, రామచంద్రయ్య, జిల్లా సమితి సభ్యుడు కాజా పాషా, శంషాబాద్ మండలం ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఉచిత స్కాలర్ షిప్ క్యాంప్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ - డాక్టర్ హేమ సామల



సికింద్రాబాద్, ఎప్రిల్ 18(వార్త వేదిక సూర్య)
సీతాఫలమండి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో మాజీ కార్పొరేటర్ డా. సామల హేమ ఆధ్వర్యంలో టచ్ ఏ లైఫ్ ఫౌండేషన్ సహకారంతో పేద మరియు ప్రతిభ గల విద్యార్థుల కోసం ఉచిత స్కాలర్షిప్ క్యాంప్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు విశేష స్పందన లభించిందని ఆమె తెలిపారుఈ స్కాలర్షిప్ క్యాంప్‌లో పలు కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు భారీగా పాల్గొన్నారు. విద్యార్థుల విద్యా ప్రగతిని దృష్టిలో ఉంచుకుని, వారి ఆర్థిక పరిస్థితులను పరిశీలిస్తూ, అర్హులైన వారికి స్కాలర్షిప్‌లు అందించేందుకు ప్రాథమికంగా నమోదు ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా ధ్రువపత్రాలు, ప్రతిభను పరిశీలిస్తూ వారికి సరైన మార్గదర్శకత్వం కూడా అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సమాజంలో పేద కుటుంబాలకు చెందిన అనేక మంది ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నారని, అయితే ఆర్థిక ఇబ్బందుల కారణంగా వారు ఉన్నత విద్యను కొనసాగించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి విద్యార్థులకు సహాయం చేయడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె అన్నారు.ఈ కార్యక్రమానికి దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ దిశగా టచ్ ఏ లైఫ్ ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమని ఆమె కొనియాడారు. విద్య అనేది వ్యక్తి జీవితాన్ని మారుస్తుంది, కుటుంబాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంది, సమాజాన్ని సుస్థిరంగా నిలబెడుతుంది అని చెప్పారు. కాబట్టి ప్రతిభ గల ప్రతి విద్యార్థి తన లక్ష్యాలను సాధించేందుకు ఆర్థిక పరిమితులు అడ్డంకి కాకూడదని ఆమె స్పష్టం చేశారు. ఈ స్కాలర్షిప్ క్యాంప్ ద్వారా విద్యార్థులకు అవసరమైన ఆర్థిక సహాయం అందించడంతో పాటు, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం కూడా లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.టచ్ ఏ లైఫ్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడా మరిన్ని ప్రాంతాల్లో ఇలాంటి స్కాలర్షిప్ క్యాంపులు నిర్వహించి, పేద విద్యార్థులకు అండగా నిలవాలని తమ సంకల్పాన్ని వెల్లడించారు. విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి సమాజానికి ఉ పయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టచ్ ఏ లైఫ్ ఫౌండేషన్ ఫౌండర్స్ రీనా,విభూతి మరియు టచ్ ఏ లైఫ్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు

## రాజేంద్రనగర్ రిపోర్టర్ల 'క్రికెట్ మీట్'



**: సీనియర్ల సమక్షంలో ఉత్సాహంగా సాగిన చర్చ**

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 18 ( వార్త వేదిక సూర్య ) :
రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మరియు డిజిటల్ మీడియా ప్రతినిధుల మధ్య ఆత్మీయతను, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని పెంపొందించే లక్ష్యంతో త్వరలో మీడియా క్రికెట్ ట్రోఫీ ని నిర్వహించనున్నట్లు నిర్వాహక కమిటీ ప్రతినిధులు ప్రకటించారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలో సీనియర్ రిపోర్టర్ల సమక్షంలో ఈ టోర్నమెంట్ నిర్వహణపై ప్రత్యేక సన్నాహక సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా సీనియర్ రిపోర్టర్లు మాట్లాడుతూ, నిరంతరం వార్తల సేకరణలో తలమునకలై ఉండే విలేకరులకు మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ క్రీడా వేదిక ద్వారా విలేకరులందరూ ఒకే చోట చేరి తమ అనుభవాలను పంచుకోవడానికి, వృత్తిపరమైన సంబంధాలను పటిష్టం చేసుకోవడానికి అవకాశం ఏర్పడుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ క్రీడా పోటీలు కేవలం గెలుపోటముల కోసం కాకుండా, విలేకరుల ఐక్యతను చాటిచెప్పేలా నిర్వహిస్తామని నిర్వాహకులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పలువురు సీనియర్ మరియు జూనియర్ రిపోర్టర్లు పాల్గొన్నారు







## సీనియారిటీ ఆధారంగా జనగణన విధులు కేటాయించాలి

**టియుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు - రామినేని వెంకటేశ్వర్లు(ఆర్.వి)**

సికింద్రాబాద్ ఎప్రిల్ 18(వార్త వేదిక సూర్య)
తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టియుటియఫ్) తరుపున గౌరవ జనగణన డైరెక్టర్ భారతి హోళికేరి ను మర్యాదపూర్వకంగా కలిసి ఉపాధ్యాయులకు వేసే డ్యూటీలను వారి వారి హోదాల పరంగా మరియు సీనియారిటీ పరంగా వేయాలని తప్పుగా వచ్చిన ఆర్డర్లను వెంటనే సరిచేయాలని విన్నవించడం జరిగింది. అలాగే ఎవరైనా టీచర్లు అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలియవస్తే విధుల నుండి తప్పించాలని కోరడం జరిగింది. అదే విధంగా ఉపాధ్యాయులకు సంబంధించిన ఉత్తర్వుల్లో స్పష్టంగా జనగణన తేదీలను ఇచ్చి ఆ తేదీల్లో ఉపాధ్యాయులకు వేరే ఏ విధమైన డ్యూటీలు వేయకుండా చూడాలని కోరడం జరిగింది. బడిబాట కార్యక్రమాన్ని కూడా జనగణనకు ఇబ్బందిలేని తేదీల్లో ఉండే విధంగా డైరెక్టర్ గారికి తెలియజేయాలని విన్నవించడం జరిగింది. పై విషయాలపై వారు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు(ఆర.వి), హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తలూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పలువురు ముఖ్య నాయకులను మర్యాద పూర్వకంగా కలసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 18 (వార్తా వేదిక సూర్య )






ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మరియు పి ఆర్ టి యు టి ఎస్ కట్టంగూరు మండల శాఖ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య వారి పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మరియు క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ని మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులను పొందడం జరిగినది, అని వారు తెలిపారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లాలో బాలబాలికల హ్యాండ్ బాల్ అకాడమీ ఏర్పాటు కోసం మంత్రి ప్రాతినిధ్యం చేయగా, వారు సానుకూలంగా స్పందిస్తూ నల్లగొండ జిల్లాలో హ్యాండ్ బాల్ అకాడమీ ఏర్పాటుకు నా వంతు కృషి చేస్తూ, పూర్తి సహకారాన్ని అందిస్తానని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ పక్షాన వారికి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ విప్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ని మరియు ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీ పాల్ రెడ్డి ని, పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పులగం దామోదర్ రెడ్డి, సుంకరి భిక్షం గౌడ్,ఆడిట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పేరి వెంకట్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది అని వారు తెలిపారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత : ఏస్ఐ ఎం.సంజీవ రెడ్డి

గట్టుప్పల.ఏప్రిల్ 18.వార్త వేదిక సూర్య:



రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఎస్ఐ ఎం.సంజీవ రెడ్డి పేర్కొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్ అలైవ్ జీరో ఏన్ఫోర్స్మెంట్ డే సందర్భంగా మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ పరిధిలో పలు వాహనాల డ్రైవర్ల కు ఎస్ఐ సంజీవ రెడ్డి శనివారం అవగాహన కల్పించి రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని హెల్మెట్ వినియోగం వాహన డ్రైవింగ్ లైసెన్స్ ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా డ్రైవింగ్ చేయాలని ఎస్ఐ తెలిపారు.మద్యం సేవించి వాహనం నడపడం రంగ్ రూట్ లో ప్రయాణించడం అతివేగం అతిమెత్తపు నమ్మకంతో డ్రైవింగ్ చేయడం తో అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని అన్నారు.మైనర్లకు కు వాహనాలు ఇవ్వకుడదని తల్లిదండ్రులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు పాషా,సుదర్శన్, స్వరూప్ సింగ్,నందిని పాల్గొన్నారు

# సమ్మర్ క్యాంప్ బ్రోచర్ ను ఆవిష్కరించిన కరాటే లెజెండ్ డాక్టర్ సుమన్

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 18 (వార్తా వేదిక సూర్య )

ఈనెల 17 వ తేదీన షావలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా వారి సమ్మర్ క్యాంప్ బ్రోచర్ ను కరాటే లెజెండ్ డాక్టర్ సుమన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం వేసవి సెలవుల్లో ఇలా క్యాంప్ నిర్వహిస్తూ మార్షల్ ఆర్ట్స్ విద్యను ప్రతి ఒక్కరికి అందించాలన్న వారి ప్రయత్నాన్ని అందరూ ఒక అవకాశంగా భావించి, ఈ వేసవి సెలవుల్లో కొంత సమయం మార్షల్ ఆర్ట్స్ విద్యకు కేటాయించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. అలాగే షావలిన్ షోటోఖాన్ వారిని ప్రతి సంవత్సరం సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నందుకుగాను అభినందించారు. బ్లాక్ బెల్ట్ 7 డాన్ ఇండియా చీఫ్ ఇన్స్ట్రక్టర్ ఇండియా సీనియర్ ఎగ్జామినర్ నాంపల్లి కనకారావు మాట్లాడుతూ... ఏప్రిల్ 23 నుండి జూన్ 2 వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని నల్గొండ



లోని వివేకానంద విగ్రహం దగ్గర హైదరాబాద్ రోడ్ లోని ద మాస్టర్ హై స్కూల్ లో ప్రతిరోజు ఉదయం 5:00 నుండి 6:00 గంటల వరకు. 2. సందీప్ హై స్కూల్, దేవరకొండ రోడ్, నల్గొండ లో ప్రతిరోజు ఉదయం 6:00 నుండి 7:00 గంటల వరకు. 3. సెయింట్ ఆల్ఫన్స్ హై స్కూల్, నల్గొండ. ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 8:00 గంటల వరకు. 4. శ్రీ చైతన్య హై స్కూల్, అశోక్ నగర్ సాగర్ (ఎక్స్) రోడ్, నల్గొండ. ప్రతిరోజు ఉదయం 8:00 నుండి 9:00 గంటల వరకు. నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమ్మర్ క్యాంపు నిర్వహించి అందరికీ విద్యని అందజేయాలన్నా మా ఈ ఉద్దేశాన్ని అలాగే మార్షల్ ఆర్ట్స్ విద్యను అభ్యసించే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తున్నామని అన్నారు తదుపరి వివరాల కోసం సెల్ నెంబర్ : 98495 28349, 80966 27608 ను సంప్రదించవలన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

### అనాజిపురం

### గ్రామ సర్పంచ్ అనిత మొగిలయ్య

దేవరకొండ ఏప్రిల్ 18 ( వార్త వేదిక సూర్య):-

చింతపల్లి మండలంలోని అనాజిపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ బుషిపాక అనిత మొగిలయ్య అధ్యక్షతన నిర్వహించిన అరైవ్ అలైవ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి పాల్గొని అనాజిపురం గ్రామంలో ఉన్న వాహనదారులకి గ్రామ సర్పంచ్ బుషిపాక అనిత మొగిలయ్య సొంత నిధులతో ఉచిత హెల్మెట్ పంపిణీ కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ అనిత మొగిలయ్య మాట్లాడుతూలి ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాల నివారణ పై ప్రజలకు సూచనలు చేశారు గ్రామంలోకి వచ్చే వాహనాలకు హెల్మెట్ ధరిస్తేనే గ్రామంలోకి అనుమతించాలని సూచించారు రాష్ట్రంలో నిత్యం రోడ్డు ప్రమాదాల్లో పదుల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని వాటిని నివారించడానికి అవగాహన ద్వారానే సాధ్యమని భావించి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అలైవ్ ఆరైవ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వివరించారు ప్రతి పౌరుడు బాధ్యతగా ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని సూచించారు ద్విచక్ర వాహనాలపై ప్రయారిస్తున్నా వారు ఇద్దరు హెల్మెట్ ధరించాలని అన్నారు కారులో ప్రయాణిస్తున్న వారు తప్పనిసరిగా సీటు బెల్ట్ ధరించాలని నిర్నిత వేగాన్ని మించి వాహనాలను నడపవద్దని సూచించారు ప్రతి ఒక్కరు జాగ్రత్తగా డ్రైవింగ్ చేయడం ద్వారా ప్రాణ నష్టాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలు ప్రజల భద్రత కోసం ఉపయోగకరమైన తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రియాంక ఆశా వర్కర్ సునీత పోలీస్ శాఖ సిబ్బంది గ్రామ పెద్దలు శేఖర్ రెడ్డి శ్రీకాంత్ ధర్మ రెడ్డి సందీప్ సత్యం రెడ్డి రాకేష్ అరవింద్ ప్రశాంత్ లక్ష్మయ్య లాలయ వెంకటరెడ్డి మహేష్ తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## యోజ్ఞశ్రీ పుట్టిన రోజు వేడుకలో పాల్గొన్న కంకణాల వెంకట్ రెడ్డి కేతావత్ భిల్యా నాయక్

దేవరకొండ ఏప్రిల్ 18 ( వార్త వేదిక సూర్య):-



చింతపల్లి మండల పరిధిలోని కుర్మేడ్ గ్రామానికి చెందిన నాదిరి శ్రీశైలం గారి మనుమరాలు యొజ్ఞ శ్రీ మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారి ని ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,కేతావత్ భిల్యా నాయక్, ఈ కార్యక్రమంలో నాదిరి రమెష్,పోగాకు సోమప్ప,భీమయ్య,కేతావత్ కిషన్ నాయక్, గాదిరి జంగయ్య,హరి నాయక్, వెంకటయ్య, మోగుతాల దుర్గయ్య గౌడ్,చిన్ను, జైపాల్ నాయక్, నాగార్జున, నర్సింహ తదితరులు పాల్గొన్నారు

## స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్ పంపిణీ

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 18 (వార్తా వేదిక సూర్య )



యూత్ ఫర్ సేవా నల్గొండ చాప్టర్ వారు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల రామగిరి స్కూల్ లో కిట్ డ్రైవ్ నిర్వహించారు. విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ ఒక సంవత్సరం కు సరిపడా నోట్ బుక్స్ మరియు అభ్యాసన సామాగ్రిని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ రఘుపాల్ రెడ్డి మాట్లాడుతూ..కష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తేవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ అధికారులు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల రామగిరి నల్గొండ పి. పుష్పలత, అసిస్టెంట్ ప్రొఫెసర్ (బయోటెక్నాలజీ). డాక్టర్ ఎ. వసంత, అసోసియేట్ ప్రొఫెసర్ (కెమిస్ట్రీ), డాక్టర్ ఎ. దయానంద్, అసోసియేట్ ప్రొఫెసర్ (కెమిస్ట్రీ) పిల్లలను ఉద్దేశించి ప్రసంగిస్తూ, వారి లక్ష్యాలను సాధించడానికి కష్టపడి చదువుకోవాలని యూత్ ఫర్ సేవ ద్వారా ఇచ్చిన బ్యాగ్ మరియు పుస్తకాలని జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని చెప్పారు. అంతేకాకుండా జీవితంలో ఉన్నత స్థాయి వచ్చిన తర్వాత సమాజానికి సేవ చేయాలని చెప్పారు, సుజిత్ రెడ్డి యూత్ ఫర్ సేవ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు విద్యార్థులతో మాట్లాడుతూ.. కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో నాగేంద్ర చారి యూత్ ఫర్ సేవ ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ కూడా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. యూత్ ఫర్ సేవా భారతదేశం అంతటా విద్యా , వైద్యం, నైపుణ్య శిక్షణ, పర్యావరణ అంశాలపై నిర్వహిస్తున్న వివిధ సేవ కార్యక్రమాలను స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో టి . సి ఎస్ టీమ్ లీడర్ శ్రవణ్ కుమార్ మరియు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దక్షిణాది రాష్ట్రాలను బలహీనపరిచే ప్రయత్నాలను ప్రజలు గట్టిగా తిప్పికొడుతున్నారు

### ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 18 (వార్తా వేదిక సూర్య )




ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సీఎల్పీ మీడియా సెంటర్ వద్ద మాట్లాడుతూ..నిన్న పార్లమెంట్‌లో ఈ దేశాన్ని కబళించేందుకు చూసిన బీజేపీ కుట్రలను ఈ సందర్భం లో తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే విధంగా బీజేపీ చేస్తున్న రాజకీయాలకు దేశ ప్రజలు ఇక మోసపోవడం లేదని అన్నారు, భారతదేశంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలు ఒకే వేదికపైకి వచ్చి 'ఇండియా' కూటమిగా ఏర్పడి బీజేపీకి గట్టి ప్రత్యామ్నాయం చూపిస్తున్నాయి. ఈ కూటమికి నాయకత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ మరోసారి తన నాయకత్వాన్ని నిరూపించారన్నారు. డీలిమిటేషన్ అంశాన్ని మహిళా రిజర్వేషన్ బిల్లుతో లేదా ఇతర బిల్లులతో లింక్ చేయడం పూర్తిగా తప్పు. ఇది ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేసే విధంగా ఉంది. అభివృద్ధిలో ముందున్న దక్షిణాది రాష్ట్రాలకు ఈ బిల్లు వల్ల నష్టం కలుగుతుంది. ఈ అన్యాయాన్ని అడ్డుకోవడానికి దక్షిణాది రాష్ట్రాలన్నీ ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉంది. అందుకే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి రావాలని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలమైన శక్తిగా పనిచేశారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో 'ఇండియా' కూటమి బలంగా ఈ బిల్లును అడ్డుకుంది.

మోదీకి కౌంట్‌డౌన్ మొదలైంది. దక్షిణాది రాష్ట్రాలకు మోదీ అన్యాయం చేయాలని చూస్తుంటే, రాహుల్ గాంధీ, మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గట్టిగా నిలబడి ఈ రోజు బిల్లును అడ్డుకోవడం గొప్ప విషయం అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు పై కూడా బీజేపీ వైఖరి స్పష్టంగా లేదు. ఈ బిల్లు విషయంలో బీజేపీ ద్వంద్వనీతి కనిపిస్తుంది. మహిళా బిల్లును అమలు చేయాలనే ఉద్దేశం లేకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం బిల్లును వాడుకుంటున్న విధానం నిన్న తేటతెల్లమైంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యలే ఈ విషయాన్ని బయటపెట్టాయి. బిల్లు ఆమోదం పొందకపోయినా తమకు నష్టం లేదని చెప్పడం వారి అసలు ఉద్దేశాన్ని వెల్లడిస్తుంది. దక్షిణాది రాష్ట్రాలను బలహీనపరిచే ప్రయత్నాలను ప్రజలు గట్టిగా తిప్పికొడుతున్నారు. ఈ నేపథ్యంలో 'ఇండియా' కూటమి దేశాన్ని రక్షించే శక్తిగా నిలుస్తోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి, చిన్న రాష్ట్రాల హక్కులను రక్షించడానికి మా 'ఇండియా' కూటమి పోరాటం కొనసాగుతుంది. తెలంగాణ రాష్ట్రం తరఫున, దక్షిణాది రాష్ట్రాల ఐక్యత కోసం కృషి చేస్తున్న రేవంత్ రెడ్డి కి మనస్పూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అన్నారు.

# ప్రభుత్వం రూపొందించిన విధివిధానాల ప్రకారమే ధాన్యం సేకరణ చేయాలి



## రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎన్. కోదండ రెడ్డి

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 18 (వార్తా వేదిక సూర్య )

ప్రభుత్వం రూపొందించిన విధివిధానాల ప్రకారమే ధాన్యం సేకరణ చేయాలని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎన్. కోదండ రెడ్డి అన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం అమ్మిన తర్వాత మిల్లులకు వెళ్లాల్సిన అవసరం లేదని ,ఒకవేళ ఎవరైనా రైతులను రైస్ మిల్లులకు పంపిస్తే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. శనివారంరైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాల బావి ,ఎస్ఎల్ బి సీ మార్కెట్ యార్డ్ లో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత అధికారులతో కలిసి తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాలలోని ధాన్యపు రాశులు, తేమ, తాలు,తరుగు తదితర వివరాలను తెలుసుకోవడమే కాకుండా ధాన్యాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం రెండుచోట్ల రైతులు, హమాలీలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, అధికారులతో సమావేశాలు నిర్వహించారు. ధాన్యం సేకరణ పాలసీకి విరుద్ధంగా ఎవరు సేకరణ చేయకూడదని, ధాన్యం కొనుగోలు విషయంలో రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదని, ఇందుకు సంబంధిత శాఖల అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలులో మిల్లర్ల ప్రమేయం ఉండరాదని ,కొనుగోలు కేంద్రంలో రైతు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు మాత్రమే సంబంధం ఉంటుందని, ధాన్యం అమ్మిన వెంటనే రైతుకు పక్కా రశీదు ఇవ్వాలని, అనంతరం రైతు బ్యాంక్ అకౌంట్లో డబ్బులు జమ చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రం నుండి మిల్లులకు ధాన్యాన్ని పంపించిన తర్వాత మీల్లులకు వెళ్లాల్సిన బాధ్యత అధికారులదేనని, ధాన్యం విషయంలో రైస్ మిల్లర్ల పెత్తనం కుదరదని, గతంలో పద్ధతి చెల్లదని ఆయన స్పష్టం చేశారు. తాలు ,తరుగు ,తేమకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే రైతులు కొనుగోలు కేంద్రంలోనే పరిష్కారం చేసుకోవాలని, మిల్లర్లకు ఏదైనా సమస్య ఉంటే ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం క్వింటాలకు 45 రూపాయలు మాత్రమే హామాలి చార్జీ తీసుకోవాలని, అంతకుమించి ఎక్కువ వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం సేకరణలో ప్రజాప్రతినిధులు ,అధికారులు రైతులకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తిగా సహకరించాలని ఆయన కోరారు. ఎఫ్ సి ఐ గైడ్ లైన్స్ ప్రకారం రబీ ధాన్యం కొనుగోలు కు సంబంధించి తేమ, తరుగు వంటివి కొనుగోలు కేంద్రం లోనే ముందే చూసుకోవాలని, రైతుల సొంత ఖర్చులతో కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువస్తారని, తాలు, తరుగు పేరుతో వారిని ఇబ్బంది పెట్టడం భావ్యం కాదని, శాస్త్రీయంగా మద్దతు ధర వచ్చేలా చూడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కాంటా వేయకముందు తాలూ, తరుగు, తేమ హమాలీ పేరుతో కొనుగోలు కేంద్రాలలో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇకపై ఇలాంటివన్నీ ఉండడానికి వీలులేదని, ధాన్యం సేకరణ విధానాల ప్రకారమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, ఎవరైనా తేమ,తరుగు, తాలు పేరుతో రైతులను ఇబ్బందులు పెడితే సహించేది లేదని అన్నారు. ఇకపై ఇలాంటి అన్ని ఆపివేయాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అని, దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు, రైతు రుణమాఫీ, ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని తెలిపారు.

కాగా పలువురు రైతులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో మిల్లర్లు తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తరుగు, తాలు, తూకం పేరిట అనవసరంగా మిల్లుల వద్ద లారీలను ఆపుతున్నారని, లారీకి 10 క్వింటాళ్ల చొప్పున తరుగు తీస్తున్నారని ,ప్రభుత్వం రైతుల గురించి ఆలోచించాలని కోరారు.రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న మాట్లాడారు. రైతు సంక్షేమ కమిషన్ మెంబెర్ సెక్రెటరీ గోపాల్, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ ,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి ,మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి నాయక్, డిఎస్ఓ, తహసిల్దార్ పరశురాం, మాజీ జెడ్పిటిసి గుమ్మలమోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, ఆదర్శ రైతు రామిరెడ్డి, తదితరులు ఉన్నారు.





## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులకు ఘన సన్మానం

దేవరకొండ ఏప్రిల్ 18 ( వార్త వేదిక సూర్య):-

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైనటువంటి దేవరకొండ డిపో ఆర్టీసీ కార్మిక సంఘం జేఏసీ నాయకులు నాయకులకు ఘనంగా సన్మానం చైర్మన్ శ్రీనివాస్ వైస్ చైర్మన్ ఓరుగంటి రమేష్ గౌడ్, కోశాధికారి ఆర్ నందు లను మేమంటో శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మీ కార్మిక సంఘం సమస్యలపై నిరంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం మద్దతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు మీకు రావాల్సినటువంటి ప్రభుత్వం నుంచి బెనిఫిట్స్ అందించడంలో మా వంతు కృషి చేస్తామని తెలిపారు మీరు భవిష్యత్తులో అత్యున్నత పదవులు అధిరోహిస్తూ కార్మిక లోకానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు పున్న వెంకటేశ్వర్లు భీమగోని శివ డాక్టర్ బాషా చౌహాన్ తదితరులు పాల్గొన్నారు

## లిఖిత్ పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రుల సేవా కార్యక్రమం.. సోలిడార్ స్కూల్ పిల్లలకు అన్నదానం

దేవరకొండ ఏప్రిల్ 18( వార్త వేదిక సూర్య ):-



చింతపల్లి మాజీ ఎంపీపీ ఎర్పుల యాదమ్మ లింగయ్య మనవడు లిఖిత్ పుట్టినరోజు సందర్భంగా ఆయన తల్లిదండ్రులు ఎర్పుల రవి – ఝాన్సీ దంపతులు ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి లోని సోలిడార్ స్కూల్ పిల్లలకు భోజనాలు ఏర్పాటు చేసి పుట్టినరోజు వేడుకలను ఆనందంగా జరిపారు.

పుట్టినరోజు వంటి శుభసందర్భాన్ని సేవా కార్యక్రమంతో నిర్వహించడం అభినందనీయమని స్థానికులు, స్కూల్ ఉపాధ్యాయులు పేర్కొన్నారు. చిన్నారులతో కలిసి ఆనందాన్ని పంచుకోవడం హృద్యంగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానికులు పాల్గొని లిఖిత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు లిఖిత్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భూతరాజు భరత్, అందుగుల ఏడుకొండలు, వెంకటయ్య, అఖిల్, రామ్, బొడ్డుపల్లి సత్యనారాయణ, అందుగుల జానయ్య, ఏకుల రవి, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు

## చలివేంద్రానికి మజ్జిగ అందించడం అభినందనీయం కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి

దేవరకొండ ఏప్రిల్ 18 ( వార్త వేదిక సూర్య ):-



కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రానికి దాతలు మజ్జిగ పంపిణీ చేసి సహకరించడం అభినందనీయమని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కే ఎంపీ హెల్పింగ్ హాండ్స్ వెల్ఫేర్ సొసైటీ కి పరమేశ్వర మొబైల్స్ కొండమల్లేపల్లి వారు శనివారం మజ్జిగ అందించారు. ఈ సందర్భంగా పరమేశ్వర మొబైల్స్ నిర్వాహకులు శుక్ రాజ్ ను కే యం పి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు, సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏరుకొండ రాము, కూన భానుచందర్, శ్రీను నాయక్, హరీష్, గోపిక తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో రైస్ మిల్లర్లు పూర్తి సహకారం అందించాలి

## రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ఆదేశం..!



నల్గొండ టౌన్ ఏప్రిల్ 18 (వార్త వేదిక సూర్య)

రబీ ధాన్యం సేకరణ మార్గదర్శకాలను పాటించడంలో రైస్ మిల్లర్లు పూర్తి సహకారం అందించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి అన్నారు. శనివారం ఆయన నల్గొండ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లు, రైతు సంఘాల ప్రతినిధులు , ధాన్యం సేకరణ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా లేని విధంగా రైతులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని, రైతుబంధు, రైతు బీమా తో పాటు, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని, అందువల్ల ధాన్యం కొనుగోలులో ఎట్టి పరిస్థితులలో రైతుని ఇబ్బంది పెట్టడానికి వీలు లేదని అన్నారు . అధికారులు,ప్రజా ప్రతినిధులు,మిల్లర్లు అందరూ రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో పూర్తి సహకారం అందించాలని కోరారు. ఎఫ్ సి ఐ నిబంధనల ప్రకారమే ధాన్యం కొనుగోలు నిర్వహించడం జరుగుతున్నదని, అయితే రైతుకు, మిల్లర్లకు ఎలాంటి సంబంధం ఉండదని, కొనుగోలు కేంద్రానికి రైతుకు మాత్రమే సంబంధం ఉంటుందని, ఈ విషయంలో రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకూడదని కోరారు.

తాలు, తరుగు వంటి సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల ద్వారా చర్చించి పరిష్కరించుకోవాలని ఆయన మిల్లర్ల కు సూచించారు. ధాన్యం సేకరణ కేవలం సీజన్లో మాత్రమే ఉంటుందని, ఇది అందరి బాధ్యత అని, ధాన్యం కొనుగోలు జరిగినన్ని రోజులు అధికారులు క్షేత్రస్థాయిలో ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని చెప్పారు.రైస్ మిల్లర్లకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. రైతులు కూడా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని చెప్పారు. హరిత విప్లవం తర్వాత పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నందున ప్రతి సంవత్సరం సమస్యలు పెరుగుతున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులు సంప్రదాయ పంటల వైపు మల్లాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఒకప్పుడు నల్గొండ జిల్లాలో 4 లక్షలు ఎకరాలలో బత్తాయి పండించగా, అది ఇప్పుడు 40 వేల ఎకరాలకు పడిపోయిందని, తిరిగి బత్తాయి పండించాలని, రైతులు సంఘటితంగా ఉండేందుకు రైతు ఉత్పాదక సంస్థలను ఏర్పాటు చేయాలని, రైతు ఎప్పుడు ఒంటరివాడిగా ఉండకూడదని అన్నారు.



రైతాంగం కష్టాలలో ఉన్నప్పుడు వారి కష్టాలను దూరం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఇందుకు అందరూ కృషి చేయాలన్నారు. ధాన్యం సేకరణలో రైతులు, అధికారులు, మిల్లర్ల మధ్య సమన్వయం ఉండాలని, అధికారులు వంతుల వారిగా క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి సమస్యలు తెలుసుకొని పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.

మిల్లర్లకు సంబంధించిన బాయిల్డ్ రైస్ సమస్య ,ఇతర సమస్యలన్నింటిని రాష్ట్రస్థాయిలో చర్చించి అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న, నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్,, రైతు కమిషన్ మెంబర్ సెక్రెటరీ గోపాల్ మాట్లాడారు.

సమావేశం ప్రారంభమైన వెంటనే రెవెన్యూ. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో ఈ యసంగి లో 5,58,000 ఎకరాలలో వరి పంట సాగు చేయడం జరిగిందని, ఇందులో 3,80,000 ఎకరాలలో దొడ్డు ధాన్యం, లక్ష 70 వేల ఎకరాలలో సన్న ధాన్యం సాగు చేశారని, మొత్తం 14 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్ కు వస్తుందని అంచనా వేయడం జరిగిందని, ఇందుకుగాను జిల్లా వ్యాప్తంగా 439 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నామని, గత సంవత్సరంతో పోలిస్తే 136 కేంద్రాలు అధికంగా ప్రతిపాదించామని, ఇప్పటి వరకు 330 కేంద్రాలు ప్రారంభించి 50 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసినట్లు అయిన వెల్లడించారు.

మిల్లర్లు సమస్య వల్ల అన్లోడ్ కొంచెం ఆలస్యమైందని, శుక్రవారం చర్చల అనంతరం ఈ సమస్య పరిష్కారం అయిందని, ఇక అన్లోడ్ వేగవంతం అయ్యేందుకు ఆస్కారం ఉన్నట్టు ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సౌకర్యాలన్ని కల్పించామని ,అవసరమైన లారీలను కూడా ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు. అనంతరం చైర్మన్ కోదండ రెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ధాన్యం సేకరణలో ఎవరు రైతులను ఇబ్బంది పెట్టకూడదు అన్నది తమ ఉద్దేశమని ,అందువల్ల ప్రతి ఒక్కరూ రైతుకు సహకరించి సజావుగా ధాన్యం సేకరణ జరిగేలా చూడాలని కోరారు.

అంతకు ముందు చైర్మన్ సమీక్ష నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రాగా జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ చైర్మన్ కు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు పై చర్చించారు. ప్రభుత్వం ధాన్యం సేకరణ విషయంలో జారీచేసిన నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తే భవిష్యత్తులో రైతుకు మేలుకలుగుతుందని, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు మిల్లర్లకు సంబంధం లేకుండా చూసుకోవాలని, తరుగు, తేమ పేరిట రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే నిర్ణయం తీసుకోవాలని చైర్మన్ చెప్పారు .

ఈ సందర్భంగా చైర్మన్ భూభారతి పెండింగ్ దరఖాస్తులు, సాదా బైనామాల వివరాలను జిల్లా కలెక్టర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ మాట్లాడుతూ మార్చి 15 వరకు భూభారతి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించామని మాత్రమే ఉన్నాయని సాదా బై నామ కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు . ఆదర్శ రైతు రామిరెడ్డి ,రైస్ మిల్లర్ల సంఘం మిర్యాలగూడ కార్యదర్శి శ్రీనివాస్, నల్గొండ కార్యదర్శి భద్రాద్రి రాములు, మిల్లర్ల సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



## మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ ఆర్థిక సహాయం అందజేత

ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 18 (వార్త వేదిక సూర్య):

యాదాద్రి భువనగిరి జిల్లా

ఆత్మకూరు (ఎం) మండలం కూరేళ్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు మరణించిన కీసర గోరయ్య ఆత్మకి శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కూరెళ్ళ మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం ముత్తమ్మ ఉపసర్పంచ్ హనుమంతుల రమేష్ వార్డు సభ్యులు భాషబోయిన పాండు వడ్లకొండ ధనలక్ష్మి నరసింహ కోర్కొప్పుల మహేష్ తుమ్మలగూడెం యాదయ్య బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్ జిల్లా నాయకులు మోతె యాదిరెడ్డి అఖిలపక్ష నాయకులు భాషబోయిన రాములు ఏట ప్రభాకర్ రెడ్డి కందుల సంతోష్ కుమార్ బండ బీరయ్య హనుమంతుల తిరుమలేష్ సిద్ది వెంకటాచార్యులు పెసర మల్లారెడ్డి ఏట కృష్ణారెడ్డి ఉప్పల నవీన్ నార్కట్పల్లి ప్రేమ్ కుమార్ నిమ్మల యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## మహిళలకు కాంగ్రెస్ అన్యాయం చేసింది

### సుదగాని ఉదయ్ కిరణ్

### బీజేవైఎం జిల్లా నాయకులు.

యాదాద్రి భువనగిరి/వార్త వేధిక సూర్య :-



మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వైఖరిని యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా యువ మోర్చా నాయకులు సుదగాని ఉదయ్ కిరణ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బిజెవైఎం జిల్లా నాయకులు సుదగాని ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ, మహిళా బిల్లును కాంగ్రెస్ వ్యతిరేకించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ మహిళా వ్యతిరేకిగా బయటపడిపోయింది అని విమర్శించారు. దశాబ్దాలుగా మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే బిల్లును అడ్డుకున్న చరిత్ర కాంగ్రెస్‌ది. ఇప్పుడు బిల్లు ఆమోదం పొందిన తర్వాత కూడా సాకులు చెబుతూ, అమలును ఆలస్యం చేయాలని చూడడం కాంగ్రెస్ మహిళా వ్యతిరేక వైఖరికి నిదర్శనం అని ఆయన ఆరోపించారు. నారీ శక్తి వందన్ అధినియన్ ద్వారా దేశ ప్రధాని నరేంద్ర మోదీ మహిళలకు చారిత్రక అవకాశం కల్పిస్తే, దాన్ని కాంగ్రెస్ రాజకీయం చేసి మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోందని ఉదయ్ కిరణ్ మండిపడ్డారు. మహిళా సాధికారత విషయంలో కాంగ్రెస్ తీరును ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.

## మహిళా'ల ద్రోహి.. ఎంపీ చమల కిరణ్ కుమార్ రెడ్డి

### బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్

యాదాద్రి భువనగిరి/వార్త వేధిక సూర్య :-



మహిళా బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీనీ వ్యతిరేకిస్తూ వలిగొండ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు బొల్లా సుదర్శన్ ఆధ్వర్యంలో చేపట్టిన రాస్తారోకో లో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసి, చట్ట సభల్లో మహిళా శక్తిని పెంపొందించే సదవకాశాన్ని ప్రతిపక్ష ఇండి (కాంగ్రెస్) కూటమి పార్టీలు దూరం చేశాయి. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రతిపక్షాలు కూడా ఆమోదించి ఉంటే వారికీ గౌరవం దక్కేది. రానున్న రోజుల్లోనైనా మహిళా శక్తికి చట్ట సభల్లో సముచిత స్థానం దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు . గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు ఈ బిల్లును లోక్ సభ ముందుకు తీసుకువచ్చిన ప్రక్రియను ఎన్డీయే భాగస్వామ్య పార్టీలు మద్దతు ఇవ్వడం జరిగింది. కానీ కాంగ్రెస్ కూటమి పార్టీలు మాత్రం అడ్డుకున్నాయి. మహిళా బిల్లుకు వ్యతిరేకంగా స్థానిక ఎంపీ చమల కిరణ్ కుమార్ రెడ్డి కూడా ఓటు వేసి మహిళా లోకాని తీరని అన్యాయం చేశారు. దీని ద్వారా మహిళా వ్యతిరేకిగా, మహిళా ద్రోహిగా మిగిలిపోయారు. మహిళలు ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి అన్నారు. ఈ బిల్లు ఆమోదం పొంది ఉంటే యావత్ భారత మహిళలు ఎంతో సంతోషించి ఉండేవారు అని ఆయన అన్నారు.



## గురుకుల ప్రవేశ పరీక్షల్లో విద్యార్థుల విశేష ప్రతిభ

మోటకొండూరు/వార్త వేధిక సూర్య :-

మోటకొండూరు మండలం అమ్మనబోలు ప్రాథమిక పాఠశాల ఎంపీ పి ఎస్ అమ్మనాబోలు) విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పాఠశాల నుంచి మొత్తం 8 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, అందులో 7 మంది విద్యార్థులు సీట్లు సాధించారు. సీట్లు సాధించిన విద్యార్థులు బి అక్షిత, ఏం దివ్య, కె. భార్గవి, ఏ. పార్థు, ఏం మణి తేజ్, బి హేమంత్, పి. జయప్రకాశ్. పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయాలు, పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ, నియమిత పునరావృత తరగతులు, విద్యార్థుల వ్యక్తిగత శ్రద్ధ వంటి అంశాలు ఈ ఫలితాలకు బలంగా దోహదపడ్డాయని ప్రధానోపాధ్యాయులు సోమయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఏ ఏ పి సి చెర్ పర్సన్ బీస భార్గవి, గ్రామ సర్పంచ్ మామిడాల నరసమ్మ మల్లయ్య, ఉప సర్పంచ్ కోల క్రిష్ణ, దాతలు బీస కృష్ణంరాజు, నల్లమాస విశ్వనాథం, శీల బాలకృష్ణ అలాగే ఉపాధ్యాయులు పి. పరమేశ్వర్, ఏ అనూరాధ, అంగన్వాడి టీచర్లు బి.సిద్దమ్మ,బి.భాగ్యలక్ష్మి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## భూదాన ఉద్యమ వజ్రోత్సవ వేడుకలు

యాదాద్రి/వార్త వేధిక సూర్య :-

భూదాన ఉద్యమ వజ్రోత్సవ వేడుకల్లో ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో కలిసి కొత్తగూడెం భద్రాచలం జిల్లా కాంగ్రెస్ పార్టీ అజ్వర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్. ఈ కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించిన పోత్నక్ ప్రమోద్ కుమార్ . తెలంగాణ సర్వోదయ మండలి,వెదిరె రాంచంద్రా రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సందర్భంగా భూదాన ఉద్యమానికి శ్రీకారం చుట్టిన తొలి భూదాత స్వర్గీయ వెదిరె రాంచంద్రా రెడ్డి గారి కాంస్య విగ్రహాన్ని పోచంపల్లి చౌరస్తాలో ఆవిష్కరించారు. 100 ఎకరాల భూమిని దానం చేసి సమాజంలో సేవా భావానికి, సమానత్వానికి నాంది పలికిన మహనీయుడిగా ఆయనను నాయకులు స్మరించారు. శివరాంపల్లి నుండి ఈ నెల 16న ప్రారంభమైన సర్వోదయ పాదయాత్ర నేడు పోచంపల్లి చేరుకోవడంతో పాదయాత్రికులను ఎమ్మెల్యే అభినందించారు. భూదాన ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో విస్తరింపజేయడంలో ఈ పాదయాత్ర కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అలాగే వినోబా సేవా ఆశ్రమం వ్యవస్థాపకులు రమేష్ భయ్యా ఉత్తరప్రదేశ్ నుండి పాదయాత్రగా పాల్గొనడం విశేషంగా నిలిచింది. వినోబా భావే మందిరంలో నిర్వహించిన యజ్ఞం కార్యక్రమంలో ముందుగా పాల్గొన్నారు. యజ్ఞం అనంతరం ఏర్పాటు చేసిన సభను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భూదాన ఉద్యమం సమాజంలో సామాజిక న్యాయం, సమానత్వం సాధనకు దోహదపడిందని తెలిపారు. పేదల అభ్యున్నతికి ఈ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు.

# యూనిటీ కళాశాలలో వ్యర్థాలను సంపదగా మార్చే ఆవిష్కరణ కార్యక్రమం

## ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మన్ ప్రభాకర్ రెడ్డి హాజరు

భువనగిరి టౌన్ /ఏప్రిల్ 18/వార్త వేధిక సూర్య :-

భువనగిరి పట్టణ పరిధిలోని రాయగిరిలో గల యూనిటీ పీజీ కళాశాలలో తెలంగాణ జాతీయ హరిత దళం (తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ) ఆధ్వర్యంలో " ఏకో బజార్ - వేస్ట్ టు వెల్త్ హ్యాకతాన్( వ్యర్థాలను సంపదగా మార్చే ఆవిష్కరణ) 2026" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమన్ని కళాశాల చైర్మన్ ఈ ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. వివిధ ఇంజనీరింగ్, ఫార్మసీ ,ఎంబీఏ కాలేజీలకు చెందిన విద్యార్థులు పేపర్ క్రాఫ్ట్ , హ్యాండ్ మేడ్ ఉత్పత్తులు, మట్టి విగ్రహాల తయారీ, సీడ్ బాల్ తయారీ, సలాడ్స్ మరియు ఆర్గానిక్ ఆహార పదార్థాలు , రసాయన రహిత వస్తువులు వర్క్ షాప్ లు నిర్వహించి విద్యార్థులు పర్యావరణహితమైన అలవాట్లు, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, సహజ వనరుల సంరక్షణ వంటి అంశాలపై ప్రయోగిక జ్ఞానం పొందడం జరిగింది .ఎకో క్లబ్ కార్యక్రమాలు విద్యార్థులలో పర్యావరణ చైతన్యం పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది అని కళాశాల చైర్మన్ ఏ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో విజేతలకు మొదటి బహుమతి బత్తుల జ్యోతి రెండవ బహుమతి ఎం భాగ్యమ్మ ప్రోత్సాహక బహుమతి కదారి నికిత, తాళ్లపల్లి సింధు వారికి కళాశాల చైర్మన్ ఏ. ప్రభాకర్ రెడ్డి ,డైరెక్టర్లు సోమచంద్ , పి. గోవర్ధన్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఏ. ప్రభాకర్ రెడ్డి , డైరెక్టర్లు సోమచంద్ పి. గోవర్ధన్ రెడ్డి , యూనిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ డా. ఎం.ఎస్. సరిత , యూనిటీ ఫార్మసీ కాలేజ్ ప్రిన్సిపల్



డా. అంపటి శ్రీనివాస్ ఏఓ పి. సునీత , హెచ్ఓడి జి. సురేష్ గారు, ఉపాధ్యాయ బృందంలోని వి. రాధ, సంపత్, నాగరాణి, యమునా, ఉమారాణి, ప్రవీణ, మహమ్మద్ ఖలీల్ ,ముస్తఫా, సబియా తదితరులు పాల్గొన్నారు. విద్యార్థినీ--విద్యార్థులు ఉత్సాహంగా స్పందించారు.

# వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి






## వాహన దారులకు హెల్మెట్ తప్పనిసరి సిఐ రాఘవేందర్ రెడ్డి

## మహేశ్వరం మండల కేంద్రంలో 'అవగాహన కార్యక్రమం సర్పంచ్ మునగపాటి నవీన్

మహేశ్వరం ఏప్రిల్ 18 వార్త వేదిక సూర్య

మహేశ్వరం మండల కేంద్రంలో అవేర్నెస్ ,కార్యక్రమం వివిధ వ్యాపార సముదాయాల యూనియన్ల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సమావేశంలో మహేశ్వరం సిఐ రాఘవేందర్ రెడ్డి,పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాహనదారులు ప్రమాదాల నుండి రక్షించుకోవాలంటే తప్పనిసరిగా హెల్మెట్ ధరించడంతో పాటు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.

యువత మత్తు వ్యసనాలపై ఆందోళన

ఇటీవలి కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో యువత మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారని, దీని వల్ల చిన్న వయస్సులోనే ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో గంజాయి ఆనవాళ్లు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

అనియంత్రిత పార్కింగ్ వల్ల ప్రమాదాలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ, మహేశ్వరం చౌరస్తా వద్ద వ్యాపార కేంద్రాల వద్ద అనియంత్రిత వాహనాల పార్కింగ్ కారణంగా తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. గతంలో రోడ్డు విస్తరణ జరిగినప్పటికీ ఇంకా ఇరుకుగా ఉందని, ప్రతి వ్యాపార కేంద్రం వద్ద భద్రతా చర్యలలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

అభివృద్ధికి ప్రజల సహకారం అవసరం

అభివృద్ధి చెందుతున్న మహేశ్వరం పట్టణంలో ప్రతి ఒక్కరూ అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని, అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.


ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఎస్సైలు రాఘవేందర్, ధనుంజయ్, ప్రసాద్‌తో పాటు వ్యాపార యూనియన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



**మోత్కూరు, ఏప్రిల్ 18 ( వార్త వేదిక సూర్య):** అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక కేంద్ర లీడింగ్ ఫైర్ ఆఫీసర్ జి వెంకటేశ్వర్లు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక సేక్రెట్ ఆర్ట్ ఉన్నత పాఠశాలలో అగ్నిమాపక విపత్తు నివారణ నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం సిబ్బంది డి అర్వపల్లి, బి రవీందర్ నాయక్, జె అంజయ్య, ఎండి సిద్ధిక్, కె నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రయ్య మృతి ముదిరాజ్ సంఘానికి తీరని లోటు



**మోత్కూరు, ఏప్రిల్ 18 ( వార్త వేధిక సూర్య);** ఇటీవల అకాల మృతి చెందిన కాశమేని చంద్రయ్య ముదిరాజ్ మృతి ముదిరాజు సంఘానికి లోకానికి తీరని లోటని ముదిరాజ్ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కోమటి మత్స్యగిరి అన్నారు. శనివారం సుమంగళి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన చంద్రయ్య దశదినకర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మోత్కూరు లో పెద్దమ్మ గుడి నిర్మాణంలో, మొదటి సారిగా భవానీ మాల ధారణలో, ముదిరాజ్ సంఘం సమస్యల పరిష్కారంలో చంద్రయ్య పోషించిన పాత్ర వెలకట్టలేనిదని ఆయన సేవలను కొనియాడారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, ముదిరాజ్ సంఘం నాయకులు గడ్డం సోమ నర్సయ్య ,పన్నాల శ్రీనివాస్ రెడ్డి, కోమటి జనార్ధన్, దొంతరబోయిన వెంకటేశం, మన్నే మల్లయ్య, గుండు నర్సయ్య, గనగాని అనిల్, నిమ్మల బిక్షపతి, బందేల రవి ,శ్రీను, శ్రీహరి, భీమయ్య, చిరంజీవి నాగయ్య, రాజు, వీరేశం, అవిలయ్య, బిక్షపతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన



**మోత్కూరు, ఏప్రిల్ 18 (వార్తా వేదిక సూర్య ):** రోడ్డు ప్రమాదాలు జరిగిన వెంటనే 108, 100,112 కాల్ చేసి సమాచారం ఇవ్వాలని మోత్కూరు సి.ఐ. సి. వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం స్థానిక సేక్రేడ్, సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆరైవ్ ,ఆ లైవ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వాహనాల డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపవద్దని, విద్యార్థుల తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించే విధంగా చూసుకోవాలన్నారు. ప్రైవేట్ బస్సులు నడిపే వాహనాలు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కే సతీష్ , పోలీస్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# సి.ఐ.కు ఆత్మీయ సన్మానం



**మోత్కూరు, ఏప్రిల్ 18 ( వార్త వేదిక సూర్య ):** రోడ్డు ప్రమాదాలను భాగంగా ఆ రైవ్,బిఅలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు ముందస్తు అవగాహన కల్పిస్తున్న మోత్కూరు సీఐ వెంకటేశ్వర్లు లను శనివారం మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామ యువకులు మోత్కూరు సి.ఐ కార్యాలయంలో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ యువకులు తాటిపాముల రాము, దండబోయిన శ్రీను, నోముల రమేష్ నేత తదితరులు పాల్గొన్నారు.

# వెల్దేవి నుండి హైదరాబాద్ కు నైట్ హాల్ట్ బస్సు సౌకర్యం కల్పించాలని అసిస్టెంట్ మేనేజర్ కు వినతి



**మోత్కూరు, (అడ్డగూడూరు) ఏప్రిల్ 18 (వార్తా వేదిక సూర్య );** అడ్డగూడూరు మండలం వెల్దేవి గ్రామం నుండి నైట్ హాల్ట్ బస్సు సౌకర్యం కల్పించాలని ఆ గ్రామ సర్పంచ్ రాచకొండ రమేష్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఈ మేరకు యాదగిరిగుట్ట అసిస్టెంట్ మేనేజర్ కు వినతి పత్రాన అందజేశారు. గతంలో తమ గ్రామానికి నైట్ హాల్ట్ బస్సు ఉండేదని, గత కొద్దిరోజులు ఈ బస్సు అర్ధతరంగా రద్దు కావడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటికైనా ఈ బస్సు కల్పించాలని అసిస్టెంట్ మేనేజర్ ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బోడ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొమ్మగాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘ భవనాన్ని లీజుకు ఇస్తే సహించం

- కురుమ సంఘం రాష్ట్ర నాయకులు కర్రె వెంకటయ్య
- కేసీఆర్ ఆనవాళ్లు చెరిపే కుట్ర
- కోకాపేట కురుమ సంఘం భవనం లీజుకు ఇవ్వడం పట్ల తీవ్ర అభ్యంతరం.
- యాదగిరిగుట్ట లో చండీశ్వర సదనం కురుమ సంఘానికి చెందినదే.
- తక్షణమే లీజును రద్దు చేయాలి
- మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేష్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కు గుణపాఠం తప్పదు



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 18 ( వార్త వేదిక సూర్య) :** రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ కోకాపేటలో ఐదు ఎకరాల భూమి కేటాయించి, రూ. 5 కోట్ల నిధులను మంజూరు చేసి కురుమ కులస్తుల ఆత్మగౌరవ భవనమైన దొడ్డి కొమురయ్య కురుమ భవనాన్ని ఆంధ్ర పెత్తందారులకు లీజుకు ఇస్తామంటే సహించేది లేదని కురుమ సంఘం రాష్ట్ర నాయకులు కర్రె వెంకటయ్య మండిపడ్డారు. కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కలిసి కురుమ సంఘం భవనాన్ని విక్రయించేందుకు కుట్ర చేస్తున్నట్ల అనుమానం కలుగుతుందన్నారు. వెంటనే లీజును రద్దు చేసి కురుమ కులస్తులకు అప్పగించాలని లేనిచో రాష్ట్రవ్యాప్తంగా కురుమ కులస్తులను ఏకం చేసి ఉద్యమానికి శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. శనివారం యాదగిరిగుట్ట పట్టణంలో రాష్ట్ర కురుమ సంఘ నాయకులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేష్, బీర్ల ఐలయ్య కురుమ కులాలకు చెందిన వారైనా కులానికి వారు చేసింది ఏమీ లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో కురుమ కులస్తులకు లక్ష 25 వేల నిధులతో గొర్ల యూనిట్స్ అందజేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం గొర్లకు టీకా మందులు కూడా ఇవ్వడం లేదని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. యాదగిరిగుట్ట పట్టణంలో కురుమ కులస్తుల నిధులతో నిర్మించిన చండీశ్వర సదనం ముమ్మాటికి కురుమ కులస్తులకు చెందిందన్నారు. కానీ ఎగ్గే మల్లేశం కురుమ కులస్తులకు ఇక్కడ భవనం లేకుండా చండీశ్వర సదనాన్ని ఒక ప్రైవేటు సంస్థకు లీజుకి ఇవ్వడం సరైనది కాదన్నారు. పవిత్ర యాదగిరిగుట్ట క్షేత్రంలో కురుమ కులస్తులకు భవనం లేకపోవడం సిగ్గుచేటు అన్నారు.

రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేందుకు కుట్ర చేస్తున్నట్టుగా కనిపిస్తుంది అన్నారు. గుట్ట ప్రెసిడెన్సియల్ సూట్ పక్కనే సర్వే నంబర్ 327 లో కురుమ సంఘం భవన నిర్మాణానికి గత ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డిని ప్రభుత్వం స్థలం కోరితే సానుకూలంగా స్పందించారని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కురుమలకు స్థలం లేకుండా చేశారన్నారు. అదే స్థలాన్ని ముదిరాజ్ కులస్తులకు కేటాయించారని గుర్తు చేశారు. కురుమ కులస్తుడైన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్పందించి పక్కనే ఉన్న స్థలంలో కుర్మ సంఘ భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు.

# వేగం కన్నా ప్రాణం మిన్న.. ట్రాఫిక్ నియమాలు తప్పనిసరి

▶▶ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ -- డ్రైవర్లకు కంటి పరీక్షలు -- ఫోర్ వీలర్‌కు సీట్ బెల్ట్ కీలకం



**మొయినాబాద్, ఏప్రిల్ 18 (వార్తా వేదిక సూర్య):** వేగం కన్నా ప్రాణం ముఖ్యమని ఫ్యూచర్ సిటీ సీపీ జి. సుధీర్ బాబు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నాలుగవ దశ (ూతీతీఅజవ-ూశ్రీఅజవ) రహదారి భద్రత అవగాహన ముగింపు కార్యక్రమాన్ని మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజిత్ నగర్ రెవెన్యూ లో గల జేబీఐటి ఇంజనీరింగ్ కళాశాల లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం అనివార్యమని, అది ప్రాణాలను కాపాడే ముఖ్యమైన భద్రతా సాధనమని అన్నారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపకూడదని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ఫోర్ వీలర్ వాహనదారులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, డ్రైవర్లు కంటి పరీక్షలు చేయించుకోవడం కూడా అవసరమని సూచించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల జోన్ ఫ్యూచర్ సిటీ డీసీపీ యోగేష్ గౌతమ్, లా అండ్ ఆర్డర్ చేవెళ్ల జోన్ అధికారి శ్రీ శివం ఉపాధ్యాయ, ట్రాఫిక్ డీసీపీ ఏ. చంద్రశేఖర్, ఏసీపీ ట్రాఫిక్ మహేశ్వరం డివిజన్ అధికారులు, చేవెళ్ల ఏసీపీ కిషన్, జోన్‌కు చెందిన ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు పాల్గొన్నారు. ప్రజలు బాధ్యతతో వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నివారించగలమని అధికారులు పేర్కొన్నారు.



# పనకబండ గ్రామానికి ఐకెపి సెంటర్ ను కేటాయించాలి



**మోత్కూరు, ఏప్రిల్ 18 ( వార్త వేదిక సూర్య ):** మండలంలోని పనకబండ గ్రామానికి ఐకెపి సెంటర్ ను ఏర్పాటు చేయాలని ఆ గ్రామ ఉప సర్పంచ్, భాజపా మండల ఉపాధ్యక్షుడు రాధారపు మల్లేశం శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఇక్కడ ఐకెపి సెంటర్ లేక పోవడం వల్ల తమ గ్రామానికి చెందిన రైతులు 3 కి.మీ దూరంలో ఉన్న పుల్లాయిగూడెం, 6 కి.మీ దూరంలో ఉన్న మోత్కూరుకు వెళ్లవల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఐకెపి సెంటర్ విషయంపై ఇటీవల మోత్కూరు కు వచ్చిన డి.ఆర్. డి. ఏ కు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి పనకబండలో ఐకెపి ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## 29న దేవాలయ భూముల బహిరంగ వేలం

**మోత్కూరు, ఏప్రిల్ 18 (వార్తా వేదిక సూర్య):** మండలంలోని దాచారం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయ భూములకు ఈనెల 29న బహిరంగ వేలం నిర్వహించ నున్నట్లు దేవాలయ ఈఓ రాంగోపాల్ రావు తెలిపారు. ఆయన శనివారం మోత్కూరు లో విలేకరులతో మాట్లాడుతూ దాచారం శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయ భూములకు1-5-2026 నుండి30-4-2028 వరకు రెండు సంవత్సరాల వరకు 29న దాచారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 10.30 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ.5వేలు చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. శాలిగౌరారం మండలంలోని మనిమద్దె లోని సర్వే నెంబర్లు 28,380,381 ల్లోని 6.21 ఎకరాలు, ఉప్పలంచలోని సర్వే నెంబర్లు 356,357,366 ల్లోని10.03 ఎకరాలు, అడ్డగుడూరు మండలంలోని వెల్దె వి లోని సర్వే నెంబర్లు 362,363,364,365,366 ల్లోని11.07 ఎకరాలు, మోత్కూరు మండలంలోని పాటిమట్ల లోనిసర్వే నెంబర్లు 137,138 ల్లోని13.17 ఎకరాలు, దేవుని బండ నల్లరేగడి (దాచారం) సర్వే నెంబర్లు173,273 ల్లోని14 ఎకరాలు, దాచారంలో ని సర్వే నెంబర్లు 296,306,307,309,310,311 ల్లోని 16.07 ఎకరాలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలి

**- ఎమ్మెల్యే సామేల్**



**మోత్కూరు, ఏప్రిల్ 18 (వార్తా వేదిక సూర్య );** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సూచించారు. మండలంలోని దాచారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే తమ ధాన్యాన్ని అమ్మి మద్దతు ధర పొందాలని అన్నారు గ్రేడ్ ఏ రకం 2389 రూపాయలు గ్రేడ్ బి రకం 2369 రూపాయలు ప్రభుత్వం రైతులకు చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ పి.జ్యోతి ఆర్ ఐ సుమన్ జిపిఓ ఐలయ్య, గ్రామ సర్పంచ్ కర్నె జ్యోతి వీరేశం, ఉప సర్పంచ్ భీమనబోయిన అవిలయ్య, , పంచాయతీ కార్యదర్శి బి యాదగిరి, ఏపీఎం కే పక్కిరయ్య, సిసి పి నర్సింగరావు ,ఎల్ భాస్కర్, ఏ ఈ ఓ అశోక్, సంఘ బంధం అధ్యక్షురాలు కమ్మంపాటి రేణుక, విబికే అనిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ ఆర్థిక సహాయం అందజేత



**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 18, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం కూరేళ్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు మరణించిన కీసర గోరయ్య ఆత్మకి శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కూరెళ్ళ మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం ముత్తమ్మ ఉపసర్పంచ్ హనుమంతుల రమేష్ వార్డు సభ్యులు భాషబోయిన పాండు వడ్లకొండ ధనలక్ష్మి నరసింహ కోర్కొప్పుల మహేష్ తుమ్మలగూడెం యాదయ్య బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల స్వామి జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్ జిల్లా నాయకులు మోతె యాదిరెడ్డి అఖిలపక్ష నాయకులు భాషబోయిన రాములు ఏట ప్రభాకర్ రెడ్డి కందుల సంతోష్ కుమార్ బండ బీరయ్య హనుమంతుల తిరుమలేష్ సిద్ది వెంకటాచార్యులు పెసర మల్లారెడ్డి ఏట కృష్ణారెడ్డి ఉప్పల నవీన్ నార్కట్పల్లి ప్రేమ్ కుమార్ నిమ్మల యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# కనీస సౌకర్యాలు కరువు

**సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.జల్లెల పెంటయ్య**





**రామన్నపేట ఏప్రిల్ 18 (వార్తా వేదిక సూర్య)**

మండల కేంద్రమైన రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీలో కనీస సౌకర్యాలు కరువు అయ్యాయని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.జల్లెల పెంటయ్య పేర్కొన్నారు.సిపిఐ ఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా రామన్న పేట సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం పట్టణ సమస్యల పరిశీలన చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. రామన్నపేట పేరుకే మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధి చెందుతుందని ప్రక టించుకోవడం తప్ప కనీసం పారిశుద్ధ కార్యక్ర మాలు చేయడానికి కూడా పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని చెప్పారు. కనీసం వారానికి ఒక సారి మురికి కాలువలో బ్లీచింగ్ వేసే పరిస్థితి లేదన్నారు.. అసంపూర్తిగా మురికి కాలువ నిర్మించడం వలన మురికి నీరు చేరి ఇంటి పక్కన దోమలు ఈగలు పందులకు నిలయమై ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిసి రోడ్డు గతంలో 30 ఏళ్ల క్రితం వేసిన సిసి రోడ్లపై ఉన్న మోరీలు ధ్వంస మై ద్విచక్ర వాహనాలు అందులో పడి ప్రమాదా లు జరుగుతున్నాయి అని పట్టణ ప్రజలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు.. హరిజనవాడ నుండి అలీ సాబ్ గుట్టకు వెళ్లే ప్రధానమైన నీటి సరఫరా మెయిన్ లైన్ పలగడం వలన వాటర్ లీకేజ్ అయ్యి పెద్ద ఎత్తున నీరు చేరి దుర్గంధమై కంప చెట్లు పెరిగి పందులకు, విష సర్పాలకు నిలయంగా మారిందన్నారు గుంటలో పందులు పడి చనిపోయి దుర్వాసనతో వీధిలోని ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా చేతి పంపు మరమ్మతులు పేరిట ఊడబీకి స్పేర్ పార్ట్స్ పక్కన పడేసి చేతులు దులుపుకున్నారు అని విమర్శించారు.. అట్టి విడిభాగాలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినా అది పట్టించుకునే నాధుడే లేకపోయాడు అని పేర్కొన్నారు. రానున్న ఎండా కాలం దృష్ట్యా చేతిపంపు మరమ్మతులు చేయించడం లేదా మోటారు బిగించాలని వారు కోరారు. పట్టణ వ్యాప్తంగా ఉన్న సమస్యలపై సిపిఎం పార్టీ పట్టణ కమిటీ పక్షాన ఎన్నిసార్లు గ్రామపంచాయతీకి విన్నవించుకున్న ఫలితం శూన్యం అని వాళ్ళు వాపోయారు. రామన్నపేట పట్టణ సమస్యలు పరిష్కారం చేయనట్లయితే గ్రామపంచాయతీ ఎంపీడీవో ఆఫీస్ల ముందు ధర్నాలు నిర్వహించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, సీనియర్ నాయకులు ఆముద ఆంజనేయులు, భావాండ్లపల్లి సత్యం పల్లె సత్యం, రాసాల రమేష్, గొరిగే మల్లేశం, బండారు రాకేష్, మునుకుంట్ల రాణి, సిద్ధమ్మ, పర్స అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి
సంపుటి : 1 సంచిక : 323
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి ఆదివారం, ఏప్రిల్ 19, 2026

## బసవ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి



సంగారెడ్డి, ఏప్రిల్ 18, (వార్త వేదిక సూర్య): జిల్లా వ్యాప్తంగా శ్రీ విశ్వగురు మహాత్మ బసవేశ్వరుడు 893వ జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించాలని వీరశైవ సమాజం జిల్లా అధ్యక్షుడు ఇప్పపల్లి నర్సింహులు కోరారు. జిల్లా కేంద్రం, మున్సిపాలిటీలు, మండలాల్లో అధికారులు సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బసవేశ్వరుడు సమానత్వానికి ప్రతీకగా నిలిచి, కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి "కాయకమే కైలాసం" అనే సూత్రంతో శ్రమకు గౌరవం ఇచ్చారని తెలిపారు. ఆయన బోధనలు నేటికీ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

## 20న విద్యాపీఠంలో ఆద్యశిల మహోత్సవం



సంగారెడ్డి ఏప్రిల్ 18,(వార్త వేదిక సూర్య ) : సంగారెడ్డి మండలం ఫసల్వాదిలోని శ్రీ జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో ఈనెల 20వ తేదీన ఆద్య శిల స్థాపనోత్సవ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు. ఆశ్రమంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అష్టోత్తర శతావర్తన హనుమాన్ చాలీసా పారాయణ పురస్సర ఆద్య శిల స్థాపనోత్సవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఉదయం 8 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందని చెప్పారు. 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. సాయంత్రం ఐదు గంటలకు భక్తులచే శిలలపై బీజాక్షరాలు రాయించే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో విద్యాపీఠం సభ్యులు తోపాజి అనంత కిషన్, నీలం మధు, ప్రశాంత్ కుమార్, సెంథిల్ పాల్గొన్నారు.

## మద్దతు ధరకు వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి



మోత్కూరు, ఏప్రిల్ 18 ( వార్త వేదిక సూర్య ): మోత్కూరు వ్యవసాయ మార్కెట్ లో రైతులు తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని భాజపా పట్టణ మాజీ అధ్యక్షులు పోచం సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 10 రోజుల క్రితం వ్యవసాయ మార్కెట్ స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ ఆర్భాటంగా ప్రారంభించిన వరి ధాన్యం కొనుగోలును నేటికీ రైతుల వద్ద ఒక్క గింజ కొనలేదన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు దళారుల వద్ద ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకోవాల్సి పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాల బారిన పడకుండా దళారులు అడిగిన ధరకు ఇస్తూ రైతులు నిలువు దోపిడీకి గురిఅవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వరి మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చిన జిల్లా అధికార యంత్రాంగం ఇంకా నిద్రమత్తులో ఉందన్నారు. రైతుల వరి ధాన్యాన్ని కొనుగోలుకు ఏలాంటి కనీస ఏర్పాట్లు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. రైతులు రాబోయే అకాల వర్షాల భయంతో రోజురోజు భయాందోళనకు గురవుతుండగా అధికారులు మార్కెట్ పాలకవర్గం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు ఇప్పటికైనా వరి ధాన్యం వెంటనే కొనుగోలు చేయుటకు తగిన ఏర్పాటు చేసి అకాల వర్షాల నుండి రైతులను ఆదుకోవాలని సంబంధిత అధికారులను పాలకవర్గాన్ని కోరారు.

## బాల్య వివాహాలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



మోత్కూరు, ఏప్రిల్ 18 (వార్తా వేదిక సూర్య ): బాల్య వివాహాలను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్కోప్ స్వచ్ఛంద సంస్థ కురిమేటి యాదయ్య కోరారు. శనివారం మున్సిపల్ పరిధిలోని కొండ గడపలోని ప్రాథమికోన్నత పాఠశాలలో జస్ట్ రైట్స్ వారి సౌజన్యంతో విజిలెన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆవల వెంకన్న, అంగన్వాడి టీచర్లు అలివేలుమంగ, రేణుక, ఉపాధ్యాయులు సత్తయ్య, శ్రీను, శ్యామల, మహిళలు ఎం రేణుక, జి సువర్ణ, వి రేణుక, ఆశ వర్కర్ వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.




# భూదానోద్యమంతో పేదల జీవితాల్లో వెలుగులు

- వెదిరె రామచంద్రారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,
- హాజరైన పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 18 ( వార్త వేదిక సూర్య ): భూదానోద్యమంతో పేదల జీవితాల్లో వెలుగులు నింపిందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. శనివారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని చౌటుప్పల్ చౌరస్తాలో వెదిరే రామచంద్రారెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రథమ భూదాత వెదిరే రామచంద్రారెడ్డి కాశీస్య విగ్రహాన్ని, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో కలసి ఆయన ఆవిష్కరించారు. స్థానిక టూరిజం పార్క్ లో ఆచార్య వినోబా భావె, వెదిరే రామచంద్రారెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. 75వ వజ్రోత్సవాల సందర్భంగా వినోబా మందిరాన్ని సందర్శించి పాదయాత్ర బృందానికి, భూదాన్ భూమి గ్రహీతలకు, నాయ కులకు శాలువాతో ఘనంగా సత్కరించి మెమెంటోలను అందజేశారు. వారు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భూదాన దాతృత్వం దేశానికి మార్గదర్శకశీగా నిలచిందని అన్నారు . భూదానోద్యమం భూసంస్కరణలకు దేశంలో ఆర్థిక అసమానతలు తొలగడానికి దోహదపడిందని అన్నారు. 100 ఎకరాల భూదానంతో మొదలైన ఉద్యమం 44 లక్షల ఎకరాల భూమిని దానంగా సేకరించి, 40 లక్షల మంది పేదలకు భూమిని పంచి పెట్టారని అన్నారు. ఈ భూదానోద్యమంతో పోచంపల్లికి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రతిష్టలు లభించాయని అన్నారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ వేదిరే రామచంద్రారెడ్డి 1000 ఎకరాల భూమిని పేదలకు దానం చేసిన కారణజన్ముడని అన్నారు. భూమిని దానశీ చేయకుంటే భూదానోద్యమం ఆలోచన వచ్చేది కాదని అన్నారు. రామచంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయమని , భూదానోద్యమ స్ఫూర్తితో యువత సామాజిక స్పృహ పెంపొంది ంచాలని అన్నారు. భూదానోద్యమ స్ఫూర్తితోనే ఇందిరాగాంధీ సీలింగ్ యాక్ట్ ను తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాలకు భూములను పంచి అంకురాపణ చేశారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశాన్ని విచ్ఛినం చేయాలని దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే విధంగా డెలిమిటేషన్ బిల్లులో మహిళా బిల్లును జోడించి పెట్టడంతో పార్లమెంటులో బిల్లు వీగిపోయిందని అన్నారు. ఇది ప్రధాని నరేంద్ర మోడీకి చెంప పెట్టు లాంటిదని అన్నారు. ప్రధాని ఒంటెద్దు పోకడలు మాని ప్రతిపక్ష అభిప్రాయాలతో బిల్లును ఏర్పాటు చేయాలని సూచించారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భూదానోద్యంతో పోచంపల్లి గ్రామం దశదిన మార్చిందని అన్నారు. సమాజంలో సమానత్వం సేవా భావం పెంపొందించడంలో భూదానోద్యమం కీలక పాత్ర పోషించిందని అన్నారు. వేదిరే రామచంద్రారెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. శివరాంపల్లి నుండి పోచంపల్లికి చేపట్టిన పాదయాత్ర బృందానికి ఘనస్వాగతంపలికి, పాదయాత్ర బృందంలో పాల్గొన్నారు. మూడు రోజులపాటు ఈ కార్యక్రమంలో అఖిల భారత సర్వోదయమండలి అధ్యక్షుడు వేదిరే రామచంద్రారెడ్డి , అఖిలభారత సేవా సంఘ ట్రస్ట్ మహాదేవ్ విద్రోహి , తెలంగాణ సర్వోదయమండలి అధ్యక్షులు తలుపునూరి కృష్ణ గౌడ్ , మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు , వైస్ చైర్మన్ కొయ్యడ రజని శ్రీనివాస్ గౌడ్, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి , ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి , నాయకులు పాక మల్లేష్ యాదవ్,కొట్టం కరుణాకర్ రెడ్డి , తడక రమేష్ , మున్సిపల్ కౌన్సిలర్లు, భూదాన్ రామచంద్రారెడ్డి సేవాసమితి అధ్యక్షుడు పోతగల దానయ్య , ఉపాధ్యక్షులు కొమ్ము లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కరగల కుమార్ పాల్గొన్నారు.

## ప్రపంచంలో భారతీయ సంస్కృతి ఎంతో విలువైనది

- వికాస్ డి ఈ డి ట్రెడిషనల్ కళాశాల లో ట్రెడిషనల్ డే పాల్గొన్న వికాస్ శిక్ష సమితి కరస్పాండెంట్ జి. ఎన్. రాజేంద్రప్రసాద్



మొయినాబాద్ ఏప్రిల్ 18 ( వార్తావేదిక సూర్య) ప్రపంచంలోనే భారతీయ సాంస్కృతి సాంప్రదాయ పద్ధతులు కట్టుబొట్టు నడవడిక ఎంతో గొప్పదని వికాస్ శిక్షా సమితి కరస్పాండెంట్ జి ఎన్ రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారము మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు సమీపంలో గల వికాస్ డిఈడీ కళాశాలలో ట్రెడిషనల్ డే ను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వికాస్ శిక్షా సమితి కరస్పాండెంట్ జి ఎన్ రాజేంద్రప్రసాద్ పాల్గొని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా డి ఈ డి చదువుతున్న మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం దాతలు సాంప్రదాయ దుస్తులతో అందరిని అలరిస్తూ ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా కళాశాల వేదికలో భారతీయ సామస్కృతికి భిన్నంగా సాంప్రదాయ దుస్తులు కట్టుబొట్టుతో పాటు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడంతో కళాశాల ప్రాంగణం ఒక్కసారిగా ట్రెడిషనల్ డే ఆట పాటలతో మారు మోగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వికాస్ శిక్ష సమితి కరస్పాండెంట్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ భారతీయ సాంస్కృతి ప్రపంచంలో అన్ని దేశాల సాంస్కృతి కన్నా గొప్ప దేశంగా భారతదేశ చాటి చెప్పిందని అన్నారు. సాంప్రదాయాన్ని గౌరవపదముగా నేటితో మోయకుండా రానున్న తరాలకు సాంస్కృతి సాంప్రదాయాలను ప్రోత్సహించాలని మనందరం కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు ఎందుకోసం అధ్యాపకులు విద్యుత్ తో పాటు పలు సాంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన పెంచాలని సూచించారు సాంస్కృతి సాంప్రదాయం లేని విద్య ఎంత నేర్చుకున్న నిరుపయోగమేనని తెలిపారు ముఖ్యంగా క్రమశిక్షణ గౌరవ సాంప్రదాయం ఎంతో అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో వికాస్ కళాశాల ప్రిన్సిపల్ కట్టెకోల రవి గౌడ్ సమస్త చైర్మన్ డాక్టర్ వి. సునీత ఆధ్యాపకులు బాలరాజ్. ఎస్ వి రావు అశోక్ సాయి తేజ. విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు..

## భారతీయ సాంప్రదాయ కళలపై విద్యార్థులకు అవగాహన



మోత్కూరు, ఏప్రిల్ 18 ( వార్త వేదిక సూర్య) మినిస్టర్ ఆఫ్ కల్చర్ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో భారతీయ సాంప్రదాయ కళలు, నాట్యం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సోషల్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా ఏర్పడిన వర్క్ షాప్ లో భాగంగా విద్యార్థులకు భారతీయ నృత్య,కళలపై అవగాహనతో పాటు అద్భుతమైన సాంప్రదాయాలు నృత్య ప్రదర్శనలు మనసుని ఆకట్టుకునే విధంగా విద్యార్థులచే ప్రదర్శించారు. నృత్య ప్రదర్శన నాట్యంలో చక్కటి ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ఆ సొసైటీ అధ్యక్షురాలు చాడా మంజుల, సభ్యురాలు కొత్తకొండ ఉషారాణి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు దేవినేని అరవింద రాయుడు, కొత్తకొండ శ్రీధర్, ఉపాధ్యాయులు మర్రి జయశ్రీ, తొర్ర ఉప్పలయ్య, వెంకటాచారి, ప్రవీణ్, రాంప్రసాద్, వెంకటయ్య, అంజయ్య, రవి తదితరులు పాల్గొన్నారు

## సాంకేతిక రంగంలో అభివృద్ధి చెందాలి

- హైదరాబాద్ సెక్షన్ ఐ ఇ ఇ ఇ.వైస్ చైర్మన్ బాల ప్రసాద్
- విద్యా జ్యోతి కళాశాలలో జాతీయస్థాయి ఈ యా కతాన్



మొయినాబాద్ ఏప్రిల్ 18 (వార్తా వేదిక సూర్య ) ప్రస్తుతం కాలంలో సాంకేతికత ఆవిష్కరణలతో దేశం ఎంతో అభివృద్ధి చెందుతున్న సమయంలోవిద్యార్థులు కొత్త ధోరణిలను ఎంచుకొని అన్వేషించేందుకు లక్ష్యంగా ముందుకెళ్లాలని హైదరాబాద్ ఐఎల్ఈ సెక్షన్ వైస్ చైర్మన్ బాల ప్రసాద్ అన్నారు మొయినాబాద్ లోని విద్యా జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయస్థాయి అవగాహన సదస్సునువిద్యార్థులకు నిర్వహించారు విద్యార్థి కళాశాల చైర్మన్ పళ్ళ రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా విద్యార్థుల సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించే వేడుకలను ఏర్పాటు చేయడంలో ఆయన ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తూ సమస్త నాయకత్వ బృందం ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ సృజన .డీ న్ పద్మజ. అకాడమిక్ జి శ్రీలత డైరెక్టర్ ప్లేస్మెంట్ వెంకటాచలం కన్వీనర్ డాక్టర్ అరుణకుమారి జాతీయస్థాయి ఏకతాన్ 2026 నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న హైదరాబాద్ సెక్షన్ ఐఈఈ ఈ వాయిస చైర్మన్ బాల ప్రసాద్ మాట్లాడుతూ ఉన్నత విద్యలో విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని కొత్తవారని ముందుకెళ్లాలని సూచించారు. విద్యార్థులు నూతన నైపుణ్యంతో ఉన్నత విద్యలో మంచి భవిష్యత్తును సంపాదించుకోవాలని పేర్కొన్నారు ఉన్నత విద్యతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్స్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఆర్టిజన్ల సమస్యల పరిష్కారానికి చర్చలు సఫలం

- సమ్మె విరమించిన విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులు



సంగారెడ్డి, ఏప్రిల్ 18,(వార్త వేదిక సూర్య): విద్యుత్ శాఖ ఆర్టిజన్ల జేఏసీ నాయకులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎమ్మెల్యే అద్దంకి దయాకర్ రావు, ఎమ్మెల్సీ కోదండరాం, టీజీ ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్ చర్చలు విజయవంత అయ్యాయని విద్యుత్ శాఖ చేసిన నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సమ్మె విరమిస్తున్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు. ట్రాన్స్కో సీఎండి తో చర్చలు సఫలం అయ్యాయని అన్నారు. మానవీయ కోణంలో సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారని, ఇకనుంచి ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా సేవలు అందిస్తామని జేఏసీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీవీ ఏఈ జేఏసీ చైర్మన్ సతీష్ రెడ్డి కన్వీనర్ సింగిరెడ్డి చంద్రరెడ్డి పాల్గొన్నారు.






Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**